ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888




Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -191 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం19 అక్టోబర్ 2025


## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్



- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి


**న్యూఢిల్లీ,,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో

# ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక

## ప్రభుత్వ ఉద్యోగులకు ఒక నెల డీఏ పెంపు

- నవంబర్ 1 నుంచి పెరిగిన డీఏ అమలు
- ప్రభుత్వంపై నెలకు రూ. 160 కోట్ల అదనపు భారం
- పోలీసులకు ఈఎల్ బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఆర్టీసీ ఉద్యోగులకు దీపావళిలోగా ప్రమోషన్లు
- 60 రోజుల్లో ఉద్యోగుల ఆరోగ్య వ్యవస్థల మెరుగుదల

**అమరావతి,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి శుభవార్త అందించారు. ఉద్యోగులకు ఒక నెల కరువు భత్యం (డీఏ) పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. పెంచిన డీఏను నవంబర్ 1వ తేదీ నుంచి వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో సమావేశమైన అనంతరం సీఎం ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. తాజా డీఏ పెంపు నిర్ణయంతో ప్రభుత్వంపై ప్రతి



## ప్రభుత్వంతో చర్చలు సఫలం ..




### ఏపీ విద్యుత్ ఉద్యోగుల సమ్మె విరమణ

- ఉద్యోగ సంఘాల నేతలతో యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు సుదీర్ఘ చర్చలు
- పలు డిమాండ్లను అంగీకరించిన యాజమాన్యం
- సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు అంగీకరించిన యాజమాన్యం

**అమరావతి,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రతిపాదనను చివరి నిమిషంలో వెనక్కి తీసుకున్నారు. విద్యుత్ యాజమాన్యం, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చలు ఫలప్రదమయ్యాయి. గురువారం అర్ధరాత్రి వరకు సాగిన చర్చల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. మిగతా 2లో...

## కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కడప దర్గా పీఠాధిపతి
- అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం
- వచ్చే నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఉర్సు వేడుకలు

**అమరావతి,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న వార్షిక ఉర్సు మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ నేడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.
మిగతా 2లో...

## పండుగలా ధాన్యం కొనుగోలు

- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

**అమరావతి,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో మంత్రి నాదెండ్ల అధ్యక్షతనమిగతా 2లో...



## ఏపీ అభివృద్ధి అజెండాగా.. మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

- మంత్రి నారా లోకేశ్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం
- ఈ నెల 19 నుంచి 24 వరకు ఆరు రోజుల పాటు ఆస్ట్రేలియాలో పర్యటన
- విశాఖ సీఐఐ సదస్సు కోసం పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం
- పలువురు ఆస్ట్రేలియా మంత్రులు, పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు

**అమరావతి,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రభుత్వం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆయన ఆరు రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు.మిగతా 2లో...



## భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

### ఆఫ్ఘన్‌తో సంబంధాలు తెంచుకుంటున్నట్లు పాక్ ప్రకటన

- భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్ తొత్తుగా మారిందన్న పాక్ రక్షణ మంత్రి
- పాక్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- సరిహద్దు ఘర్షణలు, వైమానిక దాడుల నేపథ్యంలో ముదిరిన వివాదం

**న్యూఢిల్లీ,,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఆఫ్ఘనిస్థాన్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించబోమని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. కాబూల్ ప్రభుత్వం.. భారత్, తెహ్రీక్-ఇ-తాలిబన్ మిగతా 2లో...



# బిసి బంద్ విజయవంతం




- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు

**హైదరాబాద్,,అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. మిగతా 2లో...



## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



2లో.

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన



2లో.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# ప్రభుత్వంతో చర్చలు సఫలం ..

(మొదటి పేజీ తరువాయి)
గత మంగళవారం ప్రారంభమైన చర్చలు అసంపూర్తిగా నిలిచినా, శుక్రవారం మధ్యాహ్నం 3.15 గంటలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమక్షంలో మళ్లీ ప్రారంభమయ్యాయి. పలు దఫాలుగా సాగిన చర్చల అనంతరం, సీఎం పిలుపు రావడంతో విజయానంద్ వెళ్ళి యాజమాన్యం తరఫున అంగీకరించగల డిమాండ్లపై స్పష్టత నిచ్చారు. ఆ తర్వాత జెన్‌కో ఎండీ నాగలక్ష్మి, జేఎండీ ప్రవీణ్‌చంద్ నేతృత్వంలో చర్చలు కొనసాగాయి.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే అంశంపై యాజమాన్యం అంగీకరించకపోయినా ఇతర పలు డిమాండ్లపై అంగీకారం రావడంతో సమ్మె విరమణకు ఉద్యోగ సంఘాలు ముందుకొచ్చాయి. చర్చలు అర్ధరాత్రి 2 గంటల వరకు జరిగాయి.

యాజమాన్యం అంగీకరించిన ప్రధాన డిమాండ్లు:

- కాంట్రాక్టు ఉద్యోగులకు వైద్య సేవలు, బీమా సదుపాయాల కల్పన
- పదవీవిరమణ సమయంలో ఆర్థిక ప్రయోజనాల అందజేత
- ప్రమాదానికి గురైన ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు
- 10 సంవత్సరాలు సేవలందించిన వారికి కేడర్ ఆధారంగా వెయిటేజ్ ప్రయోజనాలు
- 2022 పీఆర్సీ ప్రకారం కాంట్రాక్టు సిబ్బందికి పెరిగిన వేతనాల చెల్లింపు
- కిందిస్థాయి ఖాళీలు డిప్లమో హోల్డర్లతో భర్తీ
- గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లకు జేఎల్ఎం గ్రేడ్%-%2గా పదోన్నతి
- కారుణ్య నియామకాల వయోపరిమితిలో ఒకసారి మాత్రమే సడలింపు

కాగా, ఉద్యోగ సంఘాలు సమ్మె నోటీసులో పేర్కొన్న 29 డిమాండ్లలో మెజారిటీ అంశాలకు యాజమాన్యం అంగీకారం తెలిపింది.

అంగీకరించని ప్రధాన డిమాండ్లు:

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా చేయడం

కాంట్రాక్టు ఉద్యోగులకు ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా జీతాలు చెల్లించడం

1999%-%2004 మధ్య నియమిత సిబ్బందిని జీపీఎఫ్ పరిధిలోకి తేవడం %-% దీనిపై కమిటీ ఏర్పాటు, తరువాత నిర్ణయంమినిట్స్‌పై వివాదం %-% మార్పుల అనంతరం ఒప్పందం

చర్చల తర్వాత యాజమాన్యం తయారుచేసిన మినిట్స్ డ్రాఫ్ట్‌పై జేఏసీ నేతలు అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన హామీలు రికార్డులో మరోలా పేర్కొన్నారంటూ ఆక్షేపించారు. పలు సార్లు సవరణల అనంతరం తుది ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

# గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..

(మొదటి పేజీ తరువాయి)
ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు. చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్



నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బిసి బంద్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)
ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరనస చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్

నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

న్యూఢిల్లీ,,**అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబత ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది

దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# ఏపీ అభివృద్ధి అజెండాగా..
# మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)
ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా రెండు కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు. పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు. వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా ఉర్సు వేడుకల ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందజేశారు. వచ్చే నెల (నవంబర్) 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఏటా జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఠాధిపతి వెంట దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

## అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

హైదరాబాద్,,**అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.

# భగ్గుమన్న పాక్-ఆఫ్ఘన్

(మొదటి పేజీ తరువాయి)
పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థతో కలిసి తమ దేశంపై కుట్ర పన్నుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్‌లో నివసిస్తున్న ఆఫ్ఘన్లందరూ తక్షణమే తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ... "ఒకప్పుడు మా ఆశ్రయంలో తలదాచుకున్న కాబూల్ పాలకులు, ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చుని మాపై కుట్ర చేస్తున్నారు. ఇకపై శాంతి చర్చలు, విజ్ఞప్తులు ఉండవు. ఉగ్రవాదం ఎక్కడి నుంచి పుట్టుకొచ్చినా, వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటీవల తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ భారత్‌లో ఆరు రోజుల పాటు పర్యటించిన నేపథ్యంలో పాక్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక

నెలా రూ. 160 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని, అయినప్పటికీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "ఉద్యోగులంతా సంతోషంగా దీపావళి జరుపుకోవాలి. ఈ ఉత్సాహంతో రేపటి నుంచి మరింత బాగా పనిచేస్తారని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేవలం డీఏ పెంపు మాత్రమే కాకుండా పలు ఇతర అంశాలపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంది. పోలీసు సిబ్బందికి సంబంధించిన ఈఎల్ బకాయిల్లో మొదటి విడతగా రూ. 105 కోట్లను తక్షణమే విడుదల చేస్తామని, మిగిలిన మొత్తాన్ని జనవరిలో చెల్లిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే, ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న సింగిల్ ప్రమోషన్‌ను దీపావళి కంటే ముందే పూర్తి చేస్తామని ప్రకటించారు.

ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించిన వ్యవస్థలను 60 రోజుల్లో క్రమబద్ధీకరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీ అమలు వంటి కీలక అంశాలపై త్వరలోనే చర్చించి పరిష్కరిస్తామని, ఈ విషయాల్లో ఎలాంటి దాపరికం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. సంపద సృష్టిలో రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన సీఎం, ఉద్యోగుల సహకారంతో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# పండుగలా ధాన్యం కొనుగోలు



(మొదటి పేజీ తరువాయి)
అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు. పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు. రైతులు సులభంగా వాట్సాప్‌లో HI అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %ఁ% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ఆదివారం19 అక్టోబర్ 2025

## బాణసంచా దుకాణాల నిర్వహణకు కమిషనర్ సూచనలు



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలో దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు భద్రతాపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో దుకాణ యజమానులతో సమావేశంలో, వీవర్స్ కాలనీ మైదానంలో దుకాణాలు పెట్టే ముందు ఆర్డీవో, పోలీస్, ఫైర్, తహసీల్దార్ విభాగాల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. దుకాణాలు ఆదివారం ఏర్పాటు చేసి, మంగళవారం తొలగించాలని తెలిపారు. ఈ సూచనలు బాణసంచా అమ్మకాల సమయంలో భద్రతను నిర్ధారించడానికి ఉద్దేశించబడ్డాయి.

# చిట్యాల ఘటనపై వైఎస్ఆర్ పార్టీ ఆగ్రహం

## రాజకీయ హింసను ప్రోత్సహించొద్దు: మోహన్ రెడ్డి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)** కర్నూలు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ, క్రిష్ణగిరి మండలం చిట్యాల గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ని అడ్డుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇలాంటి రాజకీయాలను ప్రేరేపించడం సమాజానికి హానికరమని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఎవరూ అడ్డుకోవలసిన అవసరం లేదని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ, "మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నందుకే దాడి జరిగింది. గతంలో నా భర్తను హత్య చేసిన వారిలాగే ఇప్పుడు నాపై కుట్ర జరుగుతోందన్న అనుమానం ఉంది" అని అన్నారు. మహిళ అని చూడకుండా కారు అద్దాలు పగలగొట్టి అసభ్యంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని పేర్కొన్నారు. కర్నూలు మేయర్ బి.వై. రామయ్య మాట్లాడుతూ, శ్రీదేవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎప్పుడూ గొడవలు చేయలేదు. కారు అద్దాలు పగలగొట్టడం మంచి సంస్కృతి కాదని" అన్నారు. రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, "ఏ పార్టీ వారైనా గ్రామాల్లో ప్రచారం చేసుకోవచ్చు. గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అన్నారు. తదనంతరం వైఎస్ఆర్ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ని కలిసి గ్రామాల్లో ప్రశాంత వాతావరణంనెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, ఎంపీపీ డా. వెంకటరామిరెడ్డి, పగిడిరాయ్ జగన్నాథ రెడ్డి, కడమకుంట్ల అమర్నాథ్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, పోతుగల్లు వెంకటేష్, ఆగవేలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్య నిర్మూలనలో సైకిల్ వాడకం కీలకం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)**వాయు కాలుష్య నిర్మూలనలో సైకిల్ వాడకం కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ వరకు 'క్లీన్ ఎయిర్' అంశంపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ మాట్లాడుతూ, వాయు కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, వ్యక్తిగతంగా సైకిల్ వాడకాన్ని అలవాటు చేసుకుంటే వాహనాల వలన కలిగే కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఇది పర్యావరణానికి, వ్యక్తిగత ఆరోగ్యానికి రెండింటికీ మేలుచేస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు సైకిల్ వాడకానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ యన్. చిన్నరాముడు, ఇంచార్జి ఎస్.ఇ. శేషసాయి, డీసీపీ వెంకటరమణ, పారిశుద్ధ్య అధికారి నాగరాజు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత వైద్యానికి స్కిల్ ల్యాబ్‌లు కీలకం

### డా. చిట్టి నరసమ్మ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)**వైద్య విద్యార్థులు రోగులకు సురక్షితమైన వైద్యం అందించాలంటే ముందుగా ఆచరణాత్మక నైపుణ్యాలను సురక్షిత వాతావరణంలో నేర్చుకోవాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %౩% కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ అన్నారు. శనివారం నాడు కళాశాలలో మోర్టన్ సెమినార్ హాల్ మరియు స్కిల్ ల్యాబ్‌లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్కిల్ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థులు నిజజీవితంలో రోగులపై చేసే ముందుగా తమ నైపుణ్యాలను సాధన చేయవచ్చు. ఇది రోగుల భద్రతకు తోడ్పడటమే కాకుండా వైద్యుల నైపుణ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది అని చెప్పారు. అనస్థీషియా విభాగం సొంత నిధులతో పాటు 1985 బ్యాచ్ వైద్యులు అందించిన ఆర్థిక సహకారంతో ఈ ల్యాబ్ తక్కువ కాలంలో పూర్తయిందని ఆమె పేర్కొన్నారు. ఈ ల్యాబ్ వల్ల వైద్య విద్యార్థులతో పాటు నర్సింగ్, అల్లైడ్ సైన్సెస్ విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగాధిపతి డా. జి. విశాల, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, వైస్ ప్రిన్సిపల్స్ డా. సాయి, డా. సుధీర్, డా. రేణుక దేవి, డా. విజయానంద్ బాబు, డా. సింధియా శుభప్రద, ప్రొఫెసర్ డా. రామ్ శివ నాయక్, 1985 బ్యాచ్ వైద్యులు డా. అద్రూస్, డా. సుధీర్ కుమార్, డా. చంద్రశేఖర్, అనస్థీషియా విభాగపు అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీలు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

## -16మంది కి రు 8 లక్షల 53వేలు చెక్కులు పంపిణీ

### -డాక్టర్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలోని నందవరం మండలంలోని పలు గ్రామాల బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. మొత్తం 16 మందికి గాను రూ. 8,53,968 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. షేక్ షానవాజ్ – రు 115000 – నాగలదిన్నె,జి. సురేంద్ర రెడ్డి రు 109660 – గురజాల (వి),కురువ శ్రావణి రు. 86180 – కనకవీడు పేట,జంగం వేంకటేశ్వర్లు రు 71409 – గొల్ల వీధి, నందవరంబీడిద్దే హేమరాజు రు 38541 – వడ్డే స్ట్రీట్, నందవరంపాతికే చిన్న వీరేష్ రు 15000 – నాగలదిన్నె,మంత పొంపయ్య రు 26084 – మాల వీధి, నందవరం,– కె. సోమేశ్వరమ్మ రు 36327 – కనకవీడు,కాసిం బీ రు 35000 మక్కరి వీధి, నందవరంగుర్రేవోల శంకర్ రెడ్డి రు 38000 – టి సుమలగూడూర్‌వి. పద్మరాగం యోహాన్ తో రు 27114 – నది కైరవడి, జోగి సరోజా రు 20524 హాస్టల్ వీధి, నందవరంకుమ్మరి చంద్ర రు 35000 – మెయిన్ రోడ్, నందవరంసప్పోగు ప్రవీణ కుమారి రు 15000 – మాచపురం,ఇ. సుధాకర్ రు 53289 బిసికాలనీ, నందవరం,కొమ్ము యోహాను రు 131840 – కనకవీడు (వి),ఇప్పటి వరకు 122 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 1 కోటి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## లెదర్ సొసైటీలో ఎన్నో అక్రమాలు

### బయట తాళం లోపల పని

### లెదర్ సొసైటీ పై మండిపడ్డ ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు పట్టణ సమీపంలో పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన లెదర్ సొసైటీలో దొంగచాటున జరుగుతున్న అక్రమాలపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి విషయాన్ని తెలుసుకొని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నిలువ ఉన్న లెదర్ స్టాక్ ను పరిశీలించారు. సంబంధిత అధికారులకు జరుగుతున్న అక్రమాలపై విచారణకు ఆదేశించారు. బయట తాళం లోపల పని జరుగుతున్న తీరును మండిపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి షేర్ హోల్డర్లకు, దళితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# తైక్వాండోలో క్రీడాకారులు రాణించాలి: రాష్ట్ర మంత్రి టీజీ భరత్







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)** ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఏ.క్యాంపు సమీపంలోని శిక్షణ కేంద్రంలో తైక్వాండో కోచ్ జి.షఫీర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు మంత్రి టీజీ భరత్ బెల్ట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాల్లో వేలు, లక్షల్లో కోచింగ్ కోసం డబ్బులు తీసుకుంటారన్నారు. మనకు తక్కువ ఖర్చుకే ఇలాంటి క్రీడల్లో శిక్షణ లభిస్తుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు కూడా బెల్ట్స్ సాధించామని అంతటితో ఆగిపోకుండా మరింత కష్టపడాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోటాలో కూడా అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పుస్తకాలతోనే కుస్తీ పట్టకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఇక ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ గారు కర్నూలు పర్యటనకు వచ్చి కర్నూలు పేరును దేశ, ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. రానున్న రోజుల్లో కర్నూలుకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ షఫీర్, కార్పొరేటర్ క్రైస్ట పద్మలత రెడ్డి, నాయకులు చంద్రమోహన్, వినోద్ చౌదరి, శేఖర్, ప్రమోద్, రామకృష్ణ, అనిల్, మల్లికార్జున గౌడ్, వెంకటేష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కార్యాలయజిస్టు ఇందుప్రకాశ్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ కృష్ణ, సీపీఐ నాయకులు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

## "క్లీన్ ఎయిర్"పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారంలో నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం భాగంగా, కర్నూలు మెడికల్ కాలేజీలో ఈ నెల థీమ్ "క్లీన్ ఎయిర్" కు అనుగుణంగా వివిధ అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు.
కార్యక్రమాన్ని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %౩% ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం కాలేజీకి విచ్చేసిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. రఘునందన్ "స్వర్ణాంధ్ర%–%స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతిరోజు పాటించాల్సిన అలవాటు కావాలని,




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణం కాపాడి, స్వచ్ఛమైన గాలి అందరికీ అందేలా చూడడం పౌరుల బాధ్యత అని అన్నారు.
శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ వాహన వినియోగాన్ని తగ్గించి, వ్యర్థాలను దహనం చేయకుండా, పచ్చదనం పెంపొందించే దిశగా మొక్కలు నాటాలని, వాటిని పర్యవేక్షించాలని విద్యార్థులు కట్టుబడాలి" అని సూచించారు. తరువాత విద్యార్థుల ర్యాలీ నిర్వహించి, "క్లీన్ ఎయిర్ కోసం కృషి చేద్దాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. సాయి సుధీర్, డా. సింధియా శుభప్రద, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ సింధు సుబ్రమణ్యం, ఎన్.ఎస్.ఎస్. కార్యక్రమ అధికారి డా. అరుణ, డా. ప్రవీణ, డా. వెంకటేశ్వర్లు, డా. నాగార్జున, డా. సాహిల్, డా. సురేఖ, లెక్చరర్ సురేష్ కుమార్, అలాగే యూజీ, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాస్తే కేసులా

## పత్రిక విలేకరుల కు రక్షణ ఎక్కడ





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు,స్థానిక ఓర్వకల్లు మండల కేంద్రంలో మండల తాశీల్దార్ ఎదుట పత్రిక విలేకరుల నిరసన కార్యక్రమనికి ప్రజా సంఘాలు మద్దతూ అలాగే ఉప తాశీల్దార్ సతీష్ కూమార్ కి వినతిపత్రం ఇవ్వండంజరిగింది. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి రమేష్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ( ఆర్విఎఫ్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, పగిద్యాల రాజు, లు మాట్లడుతు రాష్ట్రంలో కల్తి మద్యం విక్రయాల మీద సాక్షి దినపత్రికలో వాస్తవాలను ప్రచురించడంలో కూటమి నాయకులు కంక్ష సాదింపు చర్యలకు పాల్పడుతున్నారు ఇటీవల విజయవాడలో కల్తీ మద్యం మీద వచ్చిన విజయవాడ చీఫ్ ఎడిటర్ ధనుంజయ రెడ్డి నెల్లూరు బ్యూరో మరికొందరి పత్రిక విలేకరులపై అక్రమంగా కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారుఅని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కలం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్నారు, సమాజంలో నాలుగో స్తంభం లాంటి పత్రికలపై భౌతిక దాడులు అధికమవుతున్నాయి. కాబట్టి ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రజాసంఘాల నాయకులకు మధ్య వారిదిగా ఉంటూ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ అనునిత్యం బయట జరిగే ప్రతి విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే పత్రికల ధ్యేయమని, ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ పనిని నెరవేర్చే దిశగా ఉన్నాయి, పత్రిక అటువంటి పత్రిక కలంకు సంకెళ్లు వేయడం అంటే చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. అదేవిధంగా నిజాన్ని నిర్భయంగా రాస్తే పత్రిక విలేకరులపై దాడులు చేయడం కేసులు బనాయించడం వంటివి జరుగుతున్నాయి కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రజా శ్రేయస్సు కోసం, పరితపిస్తున్నటువంటి పత్రిక విలేకరులకు రక్షణ కల్పించాలని, కలం గోంతుకు స్వేచ్ఛ కల్పించాలని,అదేవిధంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారు అన్నారు. అనంతర ఈ కార్యక్రమం లో బాస్కర్ (సాక్షి న్యూస్ ) (సివిఅర్ న్యూస్) గోపాల్, (అంధ్రప్రభ న్యూస్) శేఖర్ గౌడ్ రామకృష్ణ గౌడ్ (రిపబ్లిక్ న్యూస్) చిన్న స్వాములు (మన న్యూస్ ),రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్, సురేంద్ర యాదవ్,ముని స్వామి తదితర పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన పరిటాల సునీత

## వాల్మీకి మహర్షి జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత





**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగిరి మండలం పర్యటనలో భాగంగా ఆమె ముందుగా పోలేపల్లి గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తోన్న ఆహారం, సదుపాయాల గురించి ఆరా తీశారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన వాల్మీకి మహర్షి జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి జ్యోతుల ప్రదర్శనలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగానివాళులర్పించారు. వాల్మీకి మహర్షి కేవలం ఒక కులానికి చెందిన వారు కాదని.. ఆయన సమాజానికి ఒక దిక్సూచిలాంటి వారన్నారు. వాల్మీకి బోయలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఆ తర్వాత పోలేపల్లి గ్రామానికి చెందిన పోతుల కిష్టప్ప అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పోలేపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలను, హంద్రీనీవా జలాలతో నిండిన పోలేపల్లి సాగునీటి చెరువును పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో ఏ పంటలు సాగు చేస్తున్నారు. వాటి పరిస్థితి ఏంటి అన్నది ఆరా తీశారు. హంద్రీ – నీవా కాలువ ద్వారా వీలున్న అన్ని చెరువులకు నీరు అందిస్తున్నామని.. అయితే నీటిని మాత్రం ఎవరూ వృథా చేయవద్దన్నారు. రామగిరి మండలంలో మరిన్ని చెరువులకు రానున్న రోజుల్లో హంద్రీనీవా నీటిని అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# రైతు రాఘవేంద్ర ఆత్మహత్య

## -వైసిపీ నాయకుల సంతాపం





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 18,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని 29వ వార్డుకు చెందిన రైతు రాఘవేంద్ర (42) ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటనపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి ఆదేశాల మేరకు 29వ వార్డు ఇంచార్జ్ బోయ పామయ్యగారు, పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డిగారు, 29వ వార్డు నాయకులు నరసింహులు, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , బుట్టా రేణుక పిఏ సందీప్ ,నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాధ్ రమేష్ గారు, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, కోటకొండ నరసింహులు , పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాధ్ , పట్టణ యూత్ అధ్యక్షులు బోయ రాజు గారు, 31వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాస్ రెడ్డి, 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లిగారు, మాజీ కౌన్సిలర్ మధుబాబు రైతు రాఘవేంద్ర నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా 5వ వార్డు నాయకులు ఇబ్రహీం గారు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ , సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై ప్రశ్నించే నైతిక హక్కు వైసీపీకి లేదు

## బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)**మెడికల్ కాలేజీలపై వైసీపీకి ప్రశ్నించే నైతిక హక్కు లేదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ కేవస్ శ్రీనివాసరావు విమర్శించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు షరీన్ నగర్‌లో క్లస్టర్ ఇన్‌చార్జీలు ఎన్వి రామకృష్ణ, పి.యు. మాదన్న, జనార్ధన్ ఆచారితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (%ఞఞ%) ద్వారా మెడికల్ కళాశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని చెప్పారు. వైసీపీకి ఈ విధానం మీద అవగాహన లేకపోవడంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం 108 జీవో ద్వారా 15% సీట్లు సెంట్రల్ పూల్‌కి, మిగిలిన 85% సీట్లలో సగం కన్వీనర్ కోటా, మిగిలిన సగం యాజమాన్య మరియు ఎన్నారై కోటాలుగా విభజించి, ఒక్కో సీటును 12 నుండి 20 లక్షల వరకు విక్రయించేందుకు అనుమతించిందని గుర్తుచేశారు. "కోర్సు పూర్తయ్యే సరికి కోటి రూపాయల భారాన్ని విద్యార్థులపై మోపిన వైసీపీ ఇప్పుడు నైతిక బోధనలు చేయడం హాస్యాస్పదం" అని ఆయన ఎద్దేవా చేశారు.ప్రజా హిత పాలనను చూస్తూ ఓర్చుకోలేక వైసీపీ బురదజల్లే రాజకీయాలకు తెరతీసిందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ నాయకులు శైలజ యాదవ్, మైనార్టీ అధ్యక్షుడు ఎస్. ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, నాయకులు పుల్లయ్య గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు లో జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్

**ఓర్వకలు ప్రతినిధి, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు కర్నూలుజిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని, స్థానిక సునయన ఆడిటోరియం నందు నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలలో చివరి రోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి (ఐఏఎస్) పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.నాగముని లు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, పాణ్యం ఎమ్మెల్యే-గౌరు.చరిత రెడ్డి, ఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్- జి.నాగముని లు మాట్లాడుతూ సమాజంలో బాలికల పట్ల జరుగుతున్న అసమనతులను మరియు వారి హక్కులను బాలికల విద్య ద్వారానే రూపుమాపడానికి సాధ్యమవుతుందని అందుకని ఈ సంవత్సరం కూడా నేనే అమ్మాయి నేనే నడిపించే మార్పు అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



బాలికల పట్ల జరుగుతున్న అనేక అసమానతలుగాని, వివక్షత గాని, రక్షణగాని వారి యొక్క హక్కులను, విద్య, వైద్య పోషణ మొదలైన వాటిని పరిరక్షించి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఆడపిల్ల అంటే భారం అనుకునే రోజులు పోయాయని ఈరోజు అన్ని రంగాల్లో విద్య, వైద్య, వైజ్ఞానిక, పరిశోధన మొదలైన అన్ని రంగాల్లో బాలికలు ముందు వరుసలో ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఒక కుటుంబంలో చదువుకున్న మహిళ ఉంటే ఆ కుటుంబం అంతా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి మహిళనే ప్రధానమైన కారణం అవుతుందని, మరియు బాలికలే ఈ సృష్టికి మూలం మరియు వారే జగతికి వెలుగని తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ "భేటీ బచావో – బేటి పడావో" అనే నినాదంతో బాలికలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి- విజయ, సిడిపిఓ- శారద, సీఐ- విజయలక్ష్మి, సిపిఓ- భారతి, డిఎంహెచ్వో- శాంతికళ, డిఫెన్స్ కౌన్సిల్- సులోచన, అబ్జర్వేషన్ హోం సూపరెంటెండ్- హుసేన్ బాషా, సిడబ్ల్యుసి చైర్ పర్సన్- జుబేదా బేగం, అంగన్వాడి వర్కర్స్, సూపర్వైజర్స్, స్వర్గీయ దామోదరం సంజీవయ్య అనాధ వసతి నిలయం బాలికలు, వివిధ పాఠశాలల బాలికలు, ప్రభుత్వ అధికారులు పాల్గొని, జయప్రదం చేయడం జరిగింది.

# శ్రీ సీతారాముల ఆలయ ఆంజనేయ స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని సోదరులు



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు, నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం, అవుకు మండలం బీ నిచ్చెనమెట్ల గ్రామంలో సీతారాముల ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మరియు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికిముఖ్యఅతిథిలుగా హాజరై, పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,కాటసాని తిరుపాల్ రెడ్డి ,కాటసాని ప్రసాద్ రెడ్డి మరియు కాటసాని రమకాంత్ రెడ్డి ,గ్రామ నాయకులు,ప్రజలు భక్తులు తదితరులు.

# పాఠశాల అభివృద్ధి దాతలకు సన్మానం



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం,ఓరకల్లు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొంతలపాడు గ్రామ పెద్దలు సీనయ్య , వెంకటేశ్వర్లు, మధు పాఠశాల అభివృద్ధి కోసం శనివారం నాడు ఆఫీస్ టేబుల్స్ కుర్చీలు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్ పాల్గొన్నారు, మరియు గ్రామ పెద్దలు సీనయ్యని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగరాజు మొదలగు ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి గ్రామ పెద్దలను సన్మానించడం జరిగింది

# లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మిద్దాం

## -ఇంచార్జ్ డీ.ఎం.హెచ్.ఓ, డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి




**అనంతపురం వైద్యం, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సర్వజన ఆసుపత్రి గైనిక్ వార్డు , కాన్పుల విభాగంలో శనివారం ఆడపిల్లల ప్రాముఖ్యతను గూర్చి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ఓ, డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బాలికల యొక్క ప్రాధాన్యతను గురించి, సమాజంలో లింగ వివక్షత లేకుండా బాలికలు కూడా బాలురుతో అన్ని రంగాలలోను రాణించుతున్నారని తెలియజేశారు.

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు ఈనెల 11 నుంచి 18, వరకు జరపడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ సుచరిత మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి లింగ వివక్షత గురించి ఆడపిల్లలే ఈ తరానికి వెలుగులని అలాగే అభివృద్ధికి మూలమని తెలియజేశారు. అదేవిధంగా డెమో నాగ రాజు మాట్లాడుతూ గర్భస్థ దశలోని ఆడపిల్ల అని తెలిసి అబార్షన్లు చేయిస్తున్నారు.ఇది చట్ట విరుద్ధము ఇలా చేస్తే చట్టరీత్యా నేరము దీనికి అందరూ శిక్షార్హులని తెలిపారు. బాలిక బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న బాలికలు విద్య ఆరోగ్యం భవిష్యత్తు కోసం ఒక చిన్న అడుగు ముందుకు వేయాలని తెలిపారు, అదేవిధంగా అందరి చేత ఆడ,మగ ఇద్దరూ సమానమని లింగ వివక్షత ఉండకూడదని అందరి చేత ప్రతిజ్ఞ చేయించినారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ ఇ ఓ, గంగాధర్, వెంకటేష్, కిరణ్, వైద్యులు, స్టాఫ్ నర్సు బాలింతలు తదితరులు పాల్గొన్నారు,

# కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

## -అహ్మద్ అలీ ఖాన్






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 18)**ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ యత్నాలను వైయస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు.శనివారం అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి విస్తృతంగా సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పేదల కలల్ని కబళించే ప్రైవేటీకరణ పథకాన్ని ప్రజలు అసలు సహించరు. ప్రభుత్వ కళాశాలలను కార్పొరేట్ లాబీలకు అప్పగించి విద్యను వ్యాపారంగా మార్చే కుట్ర జరుగుతోంది. పిపిపి పేరుతో పేదల భవిష్యత్తును బలిపీఠం ఎక్కిస్తున్నారు,అని అహ్మద్ అలీ ఖాన్ మండిపడ్డారు. గత వైయస్సార్సీపీ ప్రభుత్వం పేద విద్యార్థులు కూడా డాక్టర్లుగా ఎదగాలనే సంకల్పంతో 17 కొత్త మెడికల్ కళాశాలలను నిర్మించిందని గుర్తుచేశారు."మేము నిర్మించాం. వీరు అమ్మేస్తున్నారు. ప్రజల సొత్తును కాపాడే బాధ్యత ప్రజలదే. కోటి సంతకాలతో ఈ కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలి,"అని ఆయన పిలుపునిచ్చారు.ప్రైవేటీకరణ నిర్ణయం పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యా హక్కులను దోచేస్తోందని హెచ్చరించిన అహ్మద్ అలీ ఖాన్, వైయస్సార్సీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చి పేదలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జుబేర్ అహ్మద్, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, నాయకులు అబ్రార్, రియాజ్ బాబా, అశోక్ బాబు, సుచరిత, నజీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 30 క్వింటాళ్ల పత్తిని దొంగతనం

## -పత్తి దొంగలను పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులు



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 18,(రిపబ్లిక్ న్యూస్)** గోనెగండ్ల మండలంలోని కున్నూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు 30 క్వింటాళ్ల పత్తిని దొంగిలించినట్లు బాధితుడు సుబ్బ రాయుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం అర్ధరాత్రి వాహనంలో వచ్చిన దొంగలు, నిల్వ చేసిన 50 బస్తాల పత్తిలోంచి 30 బస్తాలను అపహరించారు. సుమారు రూ. 2 లక్షల విలువైన పంట దొంగిలించబడిందని రైతు తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

# మొసలి కన్నీటి రాజకీయాలను మళ్ళీ మొదలు పెట్టిన మాజీ ఎమ్మెల్యే పత్తికొండ



**పత్తికొండ ప్రతినిధి, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్)** ఆనాడు కేఈ వాళ్ళు నా భర్తను చంపారు అని ఏడ్చి %MLA% అయితే, ఓడిన తర్వాత మళ్ళీ ఇప్పుడు అదే కేఈ వాళ్ళు నన్ను ఇబ్బంది పెడుతున్నారు అని మొసలి కన్నీరు కారుస్తుంది.విషయం ఏమిటంటే ఆనాడు మీ భర్త ఎంతో మందిని పొట్టన పెట్టుకుంటే అంత మందిలో మీ వారిని ఎవరు పొట్టన పెట్టుకున్నారో ఆ చుట్టుపక్కల వాళ్ళకి బాగా ఎరుక!! ఇక ఇప్పుడు ఆనాడు మీరు అధికారంలో ఉన్నపుడు మీ వెంట ఉండి, మీ ఆగడాలు చూడలేక బయటికి వచ్చిన వ్యక్తి మా ఊరికి మీరు ఎటువంటి ఒక్క మంచి పని చేయలేదు, మా వూరికి మీరు ఏమి చేసారో మీరు చెప్పాలని అడ్డుపడితే దానిపై మీకు సమాధానం లేక కేఈ వారిపై అభాండాలు మోపడం సరైన పద్ధతి కాదు.ఇటువంటి కుట్రా మరియు సెంటిమెంట్ రాజకీయాలను ఆపాలని విజ్ఞప్తి చేస్తున్నా.. మీ మాటలు నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరు మాజీ మీరు ఇక మాజీనే

# సోలార్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 18: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం గాంధీ సెంటర్‌లో శనివారం నాడు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం, "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసినసోలార్ ఎగ్జిబిషన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, "పర్యావరణ హితమైన విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం సమయానుకూలమైన చర్య. సౌరశక్తి ఆధారిత పరికరాలు భవిష్యత్తు తరాలకు శుభ్రమైన శక్తిని అందించడమే కాకుండా కుటుంబాల ఖర్చులను కూడా గణనీయంగా తగ్గిస్తాయి" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పునర్వినియోగ విద్యుత్ ప్రాజెక్టులు, సౌర ప్యానెల్ సబ్సిడీలు వంటి పథకాలను సమర్థంగా వినియో గించుకుని ప్రజలు లబ్ధి పొందాలన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించబడిన సోలార్ ప్యానెల్స్, హోమ్ ఇన్వర్టర్స్, ఎనర్జీ సేవింగ్ లైట్స్, స్మార్ట్ మీటర్లను పరిశీలించిన ఆమె, విద్యుత్ శాఖ అధికారుల కృషిని అభినందించారు.

నందిగామ పట్టణ ప్రజలు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణ కుమారి, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, సిటీఓలు, వివిధ శాఖల అధికారులు, వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 'శ్రీ విజయ దుర్గా ఫైర్‌వర్క్స్' దుకాణాన్ని సందర్శించిన జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అక్టోబర్ 18: (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని %ూ+ూ% కాలేజీ ఆవరణలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన 'శ్రీ విజయ దుర్గా ఫైర్‌వర్క్స్' బాణాసంచా దుకాణాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన, బాణాసంచా విక్రయదారులతో ముచ్చటిస్తూ, ప్రత్యేకంగా భద్రతా ఏర్పాట్లు, ధరలు మరియు వినియోగదారుల స్పందన గురించి అడిగి తెలుసుకున్నారు. దుకాణ నిర్వాహకులు ఈసారి విస్తృత శ్రేణిలో, నాణ్యతతో కూడిన బాణాసంచాను అందుబాటు లోకి తీసుకువచ్చినందుకు ఆయన అభినందనలు తెలిపారు. దీపావళి పండుగను సురక్షితంగా, ఆహ్లాదకరంగా జరుపుకోవాలని ప్రజలకు ఆయన ఆకాంక్షించారు. అలాగే చిన్నారులు బాణాసంచా వాడేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు బాణాసంచా వ్యాపార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబారుపేట శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానంలో చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ మండలం అంబారు పేటలో వెలసిన సత్తెమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో శనివారం ఘనంగా జరిగిన దేవస్థాన పాలకమండలి చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం లో రాష్ట్ర ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మంచాల మాధవ్ ను ఆమె శాలువాతో సత్కరించి, పాలకవర్గ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ముఖ్య మంత్రి వసంత నాగేశ్వరరావు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య "శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారు అనగానే ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజల నమ్మక దాయకమైన దైవంగాభావిస్తారు. నేషనల్ హైవేపై ఈ దేవస్థానం ఉండటంతో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించు కుంటూ తమ ప్రయాణాన్ని శుభప్రారంభంగా మార్చు కుంటారు" అని తెలిపారు.

దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, భక్తుల సౌకర్యార్థం మరిన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రాంతంలో శాంతి, ఐక్యం, అభివృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వివిధ సంఘాల చైర్మన్లు, దేవస్థాన కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# విజయవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ SC సెల్ ఆధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ం అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**




విజయవాడ:ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ, అలాగే కల్తీ మద్యం వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ %SC% సెల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కేంద్రంగా విజయవాడలోని షణ్ముఖ కళ్యాణ మండపంలో రాష్ట్రవ్యాప్త మొదటి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు:

మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర %SC% సెల్ అధ్యక్షులు %ఒజీ=% సుధాకర్ బాబుఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహన్ రావు జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావురాష్ట్ర %బాజ% సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావుఎన్టీఆర్ జిల్లా %SC% సెల్ అధ్యక్షులు పొలిమెట్ల శరత్ బాబుఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. అలాగే రాష్ట్రంలోని సామాజిక న్యాయ పరిరక్షణపై చర్చ జరిగింది. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రవాణా వాహనాల ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 18: (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద శనివారం నాడు రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీ అనంతరం నిర్వహించిన రవాణా వాహనాల ఎగ్జిబిషన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య "ప్రజలకు రవాణా భద్రతపై అవగాహన కల్పించడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తోంది," అని తెలిపారు. తక్కువ ఇంధన వినియోగ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో తోడ్పడతా యని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపుదలతో పాటు శుభ్రమైన రవాణా వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ట్రాక్టర్లు, ట్రాఫిక్ భద్రత పరికరాలు, నూతన సాంకేతి కతతో కూడిన వాహనాలు తదితరాలను ఆమె పరిశీలించి, ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో రవాణా శాఖ అధి కారుల కృషిని ప్రశంసించారు. అంతేకాక, "ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితం గా పాటించాలి. ఈ విధంగా ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి అందరూ భాగస్వా ములు కావాలి," అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, వ్యాపారవేత్తలు, సిటీఓ, కూటమి నేతలు, పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నేతలతో కలిసి మాజీ మంత్రి జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. %SC% సెల్ మీటింగ్ కోసం వెళ్తున్న సందర్భంలో, వారు మార్గం మధ్యలో ఇబ్రహీంపట్నంలోని జోగి రమేష్ నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, పలు రాజకీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో నందిగామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నందిగామలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మొక్క నాటి సందేశం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 18: (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం పాత బైపాస్ రోడ్‌లోని నంది విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం లో భాగంగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణ కుమారి, మున్సిపల్ కమిషనర్, పట్టణ అధికారులు, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, "పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రతి ఇంటి ఎదుట మొక్కలు నాటి, వాటిని సంరక్షిం చడం ద్వారా మనం భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని అందించగలము," అని చెప్పారు. అలాగే, పర్యా వరణంపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్ర మాలు అవసరమని ఆమె పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించి, స్థానికులతో ముచ్చటించారు.

# విలీనం అనే వాగ్దానం మాటలకే పరిమితం

## - 28,000 విద్యుత్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ, పవర్ జేఏసీ మోసం: సిఐటియు తీవ్ర ఆగ్రహం"

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం మరియు పవర్ జాయింట్ యాక్షన్ కమిటీలు విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న 28,000మందికి పైగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను మళ్లీ మోసం చేశాయని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ ఆరోపించారు. వారిప్రకారం, "సమాన పనికి సమాన వేతనం", ఉద్యోగ భద్రత, మరియు విద్యుత్ సంస్థలో విలీనం వంటి ప్రధాన డిమాండ్ల పై రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, సమ్మెలు జరిగి నప్పటికీ, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదు. శుక్రవారం జరిగిన చర్చల్లో పూర్తిస్థాయిలో విలీనం చేస్తా మనే ఆశలు కలిగించిన ప్రభుత్వం, చివరకు మోసపూరి తంగా వెనక్కి తగ్గింది. "కార్మికులను నమ్మించి పోరాటం పేరుతో రోడ్లపైకి తీసుకువచ్చి, చివరికి ప్రభుత్వానికి లొంగి పోయారు. ఇది ఘోరమైన నమ్మకద్రోహం. తడి గుడ్డతో కార్మికుల గొంతు కోసినట్లు అయింది" అని శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. సిఐటియు విద్యుత్ ఉద్యోగ సంఘాల



స్ట్రగుల్ కమిటీతో కలిసి సమ్మెకు పూర్తిగా మద్దతు ఇచ్చిందని, అన్ని ఆందోళనల్లో కార్యకర్తలతో కలిసి పాల్గొన్నామని ఆయన తెలిపారు. కానీ ఈ విఫల చర్చల వల్ల కార్మికుల ఆశలు చిదిమిపోయాయని, భవిష్యత్తు మళ్లీ నిర్లక్ష్యపు చీకటిలో నెట్టబడిందని మండిపడ్డారు.

**ప్రధాన డిమాండ్లు:**

1. విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల పూర్తిస్థాయి విలీనం
2. సమాన పనికి సమాన వేతనం అమలు
3. గత చర్చల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం
4. కార్మికుల భద్రత, సంక్షేమా నికి న్యాయమైన విధానం

**ముందుగల చర్యలు :**
కార్మికులందరూ మళ్లీ సంఘటి తమై పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు పిలుపునిచ్చింది.
"విలీనం అంటే అసలు ఏమిటి? ఎందుకు జరగదు? తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది" అని స్పష్టం చేశారు.
నిజమైన కార్మిక హక్కుల కోసం ధైర్యంగా నిలబడే సంఘాలను ఎంచుకోవాలని కోరారు.

**సభలో పాల్గొన్న నాయకులు :**
కే.గోపాల్ సిఐటియు నందిగామ మండల కార్యదర్శి), డి. శ్రీనివాసరావు, కిరణ్, కోటిరెడ్డి, సాల్మన్, సమీరా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఈ అన్యాయం, మోసాన్ని చరిత్ర క్షమించదని, కార్మికుల గొంతుక లను నొక్కే ప్రయత్నాలను ఇకపై భరించబోమని, అవసరమైతే న్యాయపోరాటం, రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు మళ్లీ ప్రారంభిస్తా మని సిఐటియు హెచ్చరించింది.

# పర్యావరణ హిత విద్యుత్ వినియోగానికి పునాది వేస్తున్న 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' కార్యక్రమం: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జగ్గయ్యపేట ఇన్‌డోర్ సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్ అవగాహన ర్యాలీకి కొనసాగింపుగా నిర్వహించిన "సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్" సోలార్ ఎగ్జిబిషన్‌లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"పర్యావరణ హిత విద్యుత్ వినియోగం సమయానుకూల మైన చర్య. సోలార్ పరికరాల వినియోగం భవిష్యత్ తరాలకు శుభ్రమైన శక్తిని అందించడమే కాకుండా, విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించగలదు. ప్రభుత్వం అందిస్తున్న పునర్వి నియోగ విద్యుత్ పథకాల ద్వారా ప్రజలు విస్తృతంగా లబ్ధి పొందవచ్చు," అనివివరించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సోలార్ ప్యానెల్స్, హోమ్ ఇన్‌వర్టర్లు, ఎనర్జీ



సేవింగ్ లైట్స్, స్మార్ట్ మీటర్లు వంటి పరికరాలు ప్రదర్శించబడ్డాయి. ఎమ్మెల్యే వాటిని పరిశీలించి, విద్యుత్ శాఖ అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. ఇలాంటి పర్యావరణ హిత కార్యక్రమాల్లో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని, ప్రకృతి



పరిరక్షణ లో భాగస్వాములవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ మరియు సిటీఓ అధికారులు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి కేడీసీసీ బ్యాంకు నుండి రూ.2 లక్షల ఆర్థిక సహాయం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం, అగ్రహారం గ్రామానికి చెందిన రైతు బోధ మంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో దురదృష్ట వశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఆయన క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ %–% కృష్ణ ఫార్మర్స్ సొసైటీ సభ్యుడిగా ఉండటంతో, జనతా యాక్సిడెంట్ స్కీమ్ క్రింద ఆయన కుటుంబానికి రూ. 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సహాయాన్ని ప్రతినిధిగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఒక చెక్కు రూపంలో మరణించిన రైతు సతీమణి బోధనాగేంద్రమ్మ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ అధ్యక్షులు యానాల గోపీచంద్, సెక్రటరీ నారాయణ రావు, కేడీసీసీ బ్యాంక్ జగ్గయ్యపేట మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, రైతులకు అవసరమైన సమయంలో చేయూతనిచ్చే విధంగా బ్యాంకు చర్యలు అభినందనీయమనిపేర్కొన్నారు.



# గుత్తి లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం.



**గుత్తి అక్టోబర్ 18 (రిపబ్లిక్న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో శనివారం నాడు ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్,ఆస్పత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన, ఎర్రగుడి రమేష్, మోడల్ స్కూల్ చైర్మన్ కుమార్ యాదవ్ మరియు స్థానిక టీడీపీ నాయకులు మున్సిపల్ సిబ్బందితో కలిసి గుత్తి ఆర్.యస్. సుందరయ్య కాలనీ నుండి సెంట్రల్ స్కూల్ వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మరియు కూటమి నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర గా చూడాలని ప్రతి మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం,పరిసరాల పరిశుభ్రత గురించి పట్టణవాసులకు అవగాహన కల్పించడం జరిగిందని అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర సాధిద్దామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, యర్రగుడి రమేష్, గుత్తి మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్, జంగాల సుంకన్న డి.ఈ.ఈ హేమచంద్ర కుమార్, మేనేజర్ రాంబాబు , శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ భాషా ,ఆర్.ఓ సతీష్ కమలాకర్ , ఏ.ఈ గోవిందప్ప , మెప్మా సి.ఓ చంద్ర శేఖర్ , హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళుతదితరులు పాల్గొన్నారు.

# సాహితీ మూర్తుల వర్ధంతి సభ

## కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. దామోదర రెడ్డి





ప్రసంగిస్తున్న ప్రముఖ రచయిత కల్లూరు ఆనందరావు.

**అనంతపురం సాహిత్యం, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో కమలానగర్ లోని శ్రీ సాయి డిగ్రీ కళశాలలో తెలుగు వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ మరియు శ్రీ సాయి డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ,కళారత్న రావూరి భరద్వాజ, విశాలాంధ్ర స్వర్ణోత్సవ సాహితీ పురస్కార గ్రహీత చిలుకూరి దేవపుత్ర గార్ల వర్ధంతి సభ జరిగింది.ముందుగా సాహితీ మూర్తుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రచయిత కల్లూరి ఆనందరావు మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణ ఆధునిక రచయితలకు మార్గదర్శి అని, భరద్వాజ గారి రచనలు సున్నితమైన మానసిక సంఘర్షణను కలిగి ఉంటాయని, చిలుకూరి దేవపుత్ర దళిత నేపద్యంలో వచ్చిన సాహిత్యం అద్భుతమని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. దామోదర రెడ్డి మాట్లాడుతూ తమ ప్రతిభతో విశ్వ నాధ, భరద్వాజ గార్లు జ్ఞాన పీఠ అవార్డులను సంపాదించుకున్నారని ,రాయల సీమ సాహిత్యాన్ని చిలుకూరి దేవపుత్ర గారు సుసంపన్నం చేశారని తెలిపారు. తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు టి.వి. రెడ్డి మాట్లాడుతూ సాహితీ దిగ్గజాలైన ఇలాంటి కవుల జయంతులు, వర్ధంతులు కళాశాలల్లో నిర్వహిస్తూ ఉంటే విధ్యార్థిని విద్యార్థులు తగుస్ఫూర్తిని పొందుతారనే ఉద్దేశ్యంతో ఇక్కడ ఈ వర్ధంతి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ కార్యదర్శులు కె.అల్తాఫ్, కె. సుబ్బరాయుడు ,సాహితీ మిత్రులు ఎస్. పరమేశ్వర రావు, ఆశ్రయ అనాధాశ్రమ నిర్వాహకులు ఎర్రగుంట కృష్ణా రెడ్డి ,కె.ఎల్.యన్.ప్రసాద్,విద్యార్థులతోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి ప్రాజెక్టు పైకి ఎవరు వెళ్లకండి..

## నిమ్మనపల్లి ఎస్ఐ..తిప్పే స్వామి హెచ్చరిక.



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 18**
నిమ్మనపల్లి మండలం,ముస్తూరు గ్రామానికి సమీపంలో ఉన్న బహుదా ప్రాజెక్ట్ అధిక వర్షాలు కారణంగా నిండినది కావున పైకి ఎవరికి అనుమతి లేదని ఎస్సై తిప్పే స్వామి హెచ్చరించారు.శనివారం ఎస్ఐ ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రమాదకర ప్రదేశాలను తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగిందని పిల్లలు పెద్దలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాము ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ ఆదేశాలతో ప్రాజెక్ట్ పై హెచ్చరిక బోర్డుల ఫ్లెక్సిలను ఏర్పాటు చేశా మన్నారు. ఎవరూ గానీ ప్రాజెక్టులోకి దిగడం,ఈత కొట్టడం లేదా ఇతర ప్రమాదకర కార్యకలాపాలకు దిగడానికి ఎవరికి అనుమతి లేదని ఎస్సై తెలిపారు...

# పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన కాటం ట్రేడర్స్ అధినేత కే.ప్రశాంత్ రాజ్



**పాములపాడు అక్టోబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, జిల్లా పరిషత్ హైస్కూల్ మండల్ లెవెల్ గేమ్స్ సందర్భంగా ప్రతిభ కనబరుస్తున్న 30 మంది క్రీడాకారులకుస్ఫూర్తిదాయకంగా, ప్రేరణగా నిలిచిన సామాజికవేత్త %ఉ% కాటం ట్రేడర్స్ అధినేత- కే.ప్రశాంత్ రాజ్ తమ వ్యక్తిగత శ్రద్ధతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, దుస్తులు పంపిణీ చేయడం విశేషం అన్నారు.ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ "ప్రశాంత్ రాజ్ లాంటి స్ఫూర్తిదాయక వ్యక్తులు సమాజానికి ఆభరణం. వారి సహకారంతో క్రీడాకారులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగి మండలానికి మంచి పేరు తీసుకురావాలి," అని పేర్కొన్నారు.అలాగే మండల క్రీడా సమన్వయకర్త రాజశేఖర్ , దామరేకుల.రవి, శ్రీనివాసులు మాట్లాడుతూ "విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలి. ఇండోర్ గేమ్స్ ద్వారా మానసిక చురుకుదనం, అవుట్‌డోర్ గేమ్స్ ద్వారా శారీరక దృఢత్వం పెరుగుతాయి. విద్యార్థి దశలో ఆటల ప్రాముఖ్యత అత్యంత కీలకం," అని అన్నారు."ప్రశాంత్ రాజ్ స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. విద్యార్థులు తమ ప్రతిభతో డివిజన్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొని తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలవాలి," అని కూడా వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు స్వామిశేఖర్, ఉపాధ్యాయ బృందం, క్రీడా అభ్యాసకులు, మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పాములపాడు మండలంలో ఘనంగా శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు

## సమాజ సేవకు విశేష కృషి చేస్తున్న హెడ్ కానిస్టేబుల్- ఎం.వి.రమణకు ఘనంగా సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు.



**పాములపాడు అక్టోబర్ 18 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఏం.వెంకట రమేష్ ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి హెడ్ కానిస్టేబుల్- ఎం.వి.రమణ, మండల కో ఆప్టేడ్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలీ, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు- కలబండి.అంకన్న, తదితర ప్రజాసంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు నిర్వహించారు.ధన్వంతరి జయంతి సందర్భంగా సమాజ సేవకు విశేష కృషి చేస్తున్నందుకు పాములపాడు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్- ఎం.వి.రమణకు నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు- ఎం.వెంకట రమేష్, మండల కో ఆప్షన్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు-గట్టు.శంకర్ గౌడ్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న లు శాలువా కప్పి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ ముందుగా నాయి బ్రాహ్మణులకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు పేరుపేరునా శ్రీ ధన్వంతరి జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. నాయి బ్రాహ్మణ కులానికి సంబంధించిన ధన్వంతరి వివిధ రకాల చెట్లకు, మొక్కలకు పండిన దినుసులతో ప్రజలకు ఆయుర్వేద వైద్యం చేసే వాడని అన్నారు. ఆయన నాయి బ్రాహ్మణ కుల వృత్తికి మూలపురుషుడిగా, వైద్యుడిగా ఆయన ప్రసిద్ధి చెందారని,ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ త్రయోదశి రోజున ధన్వంతరి జయంతిని జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ దీపావళి పండుగకు రెండు రోజుల ముందు వస్తుందని తెలిపారు. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు క్షీరసాగర మథనం చేసినప్పుడు, చివరగా శ్రీమహావిష్ణువు అంశగా ధన్వంతరి భగవానుడు అమృత కలశాన్ని చేతబట్టుకొని సముద్రం నుండి ఉద్భవించారు. ఈయన అమృతాన్ని తీసుకురావడం వలన, ఆయుర్వేద వైద్య శాస్త్రానికి మూలపురుషుడిగా కీర్తించబడ్డారని అన్నారు.భాగవత పురాణం ప్రకారం, ధన్వంతరి మహర్షి వైద్యం వలన ఆయురారోగ్యాలు, దీర్ఘాయుస్సు లభిస్తుందన్నారు.
ఈ రోజున మందులు లేదా ఔషధాలను దానం చేయడం చాలా ప్రయోజనకరంగా భావిస్తారని అన్నారు.
వైద్యులు మరియు విద్యార్థులు ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, శివ, పెద్ద శేషన్న, చిన్న శేషన్న, కృష్ణ, ఎస్.జంషీర్ భాష, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సింగపూర్ ఫ్లోర్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక

## బాలికలు అంతర్జాతీయ క్రీడా రంగంలో మెరిసిన ఘనత -మంత్రి సత్యకుమార్ నుండి రూ.5 లక్షల ఆర్థిక సహాయం





**శ్రీ సత్యసాయి క్రీడలు, అక్టోబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**
కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదనే స్ఫూర్తితో ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. తక్కువ సౌకర్యాల మధ్య కష్టపడి సాధన చేసి, నవంబర్‌లో సింగపూర్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లోర్ బాల్ పోటీలకు భారత జట్టులో 10 మంది విద్యార్థినులు ఎంపిక కావడం ధర్మవరం ప్రజలకు గర్వకారణంగా మారింది. బీఎస్ఆర్ మున్సిపల్ బాలిక ఉన్నత పాఠశాల పీఈటీ కనుముక్కల లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ దేవి ప్రకాష్ ఈ విషయాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుని కలిసి వివరించారు. అనంతరం హరీష్ బాబు ఈ విశేషాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. మంత్రి వెంటనే వీడియో కాల్ ద్వారా విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. విద్యార్థినుల క్రీడా పట్ల చూపిన ఆసక్తి, కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చుల కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాన్నారు. మీరు నన్ను ఆశీర్వదించి ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా, మంత్రిగా చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పుడు మీ పిల్లలు ప్రపంచస్థాయిలో జెండా ఎగరేయబోతున్నారన్నారు ఇది మనందరికి గర్వకారణమన్నారు. మహిళా శక్తి - యువ శక్తి కలిసినప్పుడు భారత్ విజయాన్ని సాధించకుండా ఉండలేదన్నారు. ఈ బాలికలు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై భారత్ తరపున మెరిసేలా ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం బాలికలు తమ ప్రతిభతో పట్టణం పేరు గర్వంగా నిలిపారన్నారు. సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో యువతకు, విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుందన్నారు. అనంతరం ఎంపికైన 10 మంది విద్యార్థినులు హరీష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పి.టి. లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్మాస్టర్ దేవి ప్రకాష్, విద్యార్థినిల తల్లిదండ్రులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రత,సంపూర్ణ ఆరోగ్యం

## మదనపల్లి టమోటో మార్కెట్ యార్డ్ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్....





**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 18**
ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ టమోటా మార్కెట్ యార్డ్ నందు నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనీ చెట్లను పెంచటం ద్వారా,ఎలెక్ట్రిక్ వాహనాలు ఉపయోగించడం వలన కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని అపుడే కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చవచ్చు అలాగే సోలార్ ను ఉపయోగించి విద్యుత్ ను ఆదా చేసుకోవచ్చు అని అన్నారు.మదనపల్లి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియచేస్తు దీపావళి పండుగ గతంలో ఇంటిని పరిశుభ్రం చేసి ఇంటి ముందు మట్టి ప్రమిదలతో దీపాలు పెట్టి పూజ చేసి దీపావళీ పండుగ జరుపుకొనే వారని కానీ ఇపుడు టపాసులు సాంప్రదాయం అయిపోయిందని చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దలు వరకు అందరూ టపాసులు కాల్చి కాలుష్యాన్ని పెంచి వాతావరణాన్ని కాలుష్యంగా మార్చేస్తున్నారని,ఇలా కాకుండా మట్టి ప్రమిదలతో దీపాలు పెట్టి దీపావళి పండుగ జరుపుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జగదీష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రోణూరు బాబు,మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# క్లీన్ ఎయిర్ థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర

## మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ్ శ్రీ






**అనంతపురం వైద్యం, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):**
స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంలో భాగంగా మెడికల్ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడవ శనివారంమొక్కలను నాటడం జరిగింది. అక్టోబర్ 2025 నెల థీమ్ "క్లీన్ ఎయిర్" ను పురస్కరించుకొని ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం. విజయ్ శ్రీ మాట్లాడుతూ ఇంధనంతో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజ్, హాస్టల్ ఆవరణలో మొక్కలను నాటారు. నాటిన మొక్కల సంరక్షణను పర్యవేక్షించాల్సిందిగా వైద్య విద్యార్థులను ఆదేశించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.షారోన్ సోనియా మాట్లాడుతూ వైద్య విద్యార్థులను కళాశాలలో సైకిల్లను వాడాలని అభ్యర్థించారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ టి.మధు మాట్లాడుతూ తులసి, రావి చెట్లు కాలుష్య నివారణలో ఉపయోగపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఆర్.శంకర్ ప్రతి వైద్య విద్యార్థిని పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సరళ, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర,ఎస్ పి ఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆది నటేష్, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆశాలత, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, డాక్టర్ సుమన గోపీచంద్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, పీజీ వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి..

**మదనపల్లె మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి నాయకులు.....**



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ పర్మనెంట్ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి లాగ అక్కడే ఉన్నాయని పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నమయ్య జిల్లా కన్వీనర్ షేక్ ముబారక్ మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ మస్తాన్, చలపతి నాయుడు విమర్శించారు.ఎన్నో సంవత్సరాలుగా కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల శాతాన్ని పెంచాలని ఎన్నిసార్లు విన్నపించుకున్న ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితుల్లో లేకపోవడం వల్ల రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు స్థానిక మదనపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశామని తెలియజేశారు. ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమలప్ప మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకి 12వ పిఆర్సిని వెంటనే ఇంప్లిమెంట్ చేయాలని పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలని కార్మికుల సమస్యల పైన నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ సహాయ కార్యదర్శి దేవేంద్ర ఉపాధ్యక్షులు రాధా పాల్గొన్నారు..

# అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులుగా సుగవాసి ప్రసాద్ బాబు....

**ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయ సేకరణ... - బలిజ సామాజిక వర్గానికి పెద్దపీట...ఇక అధికారిక ప్రకటనే ఆలస్యం...**

**అన్నమయ్య జిల్లా ( రిపబ్లిక్ న్యూస్ )**

అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి,టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబుకే దక్కనున్నట్లు ప్రచారం జరుగుతోంది.దీనికి బలం చేకూర్చేలా శుక్రవారం జిల్లా అధ్యక్ష పదవి సుగవాసి ప్రసాద్ బాబుకు ఇస్తే ఎలా ఉంటుందని ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా టీడీపీ అధిష్టానం అభిప్రాయం సేకరించింది.ఈ ఐవీఆర్ఎస్ కాల్ లో కేవలం ప్రసాద్ ఒక్కరి పేరు మాత్రమే ఉండటంతో ఈ పదవి తమ నాయకుడికే వస్తుందని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు కుటుంబం నాలుగు దశాబ్దాలకు పైగా టీడీపీలోనే కొన సాగుతోంది.పార్టీ అధికారంలో ఉన్నా లేక పోయినా,ఈ కుటుంబం టీడీపీలో కొనసాగి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీకి గట్టి పునాది వేసిందని చెప్పవచ్చు.ఈ నేపథ్యంలో విధేయతకు పెద్దపీట వేస్తూ ప్రసాద్ బాబుకు ఈ పదవి ఇవ్వనున్నారని,ఆయన సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.సుగవాసి ప్రసాద్ బాబు 30 ఏళ్లకు పైగా టీడీపీలో క్రియాశీలకంగా



వ్యవహరిస్తున్నారు.2014, 2019,2024 సాధారణ ఎన్నికల్లో ఈయన టీడీపీ తరపున టికెట్ ఆశించారు. పార్టీ టికెట్ ఇవ్వకపోయినా అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. గతంలో రాయచోటి మున్సిపాలిటీలో కౌన్సిలర్గా ఎన్నికై టీడీపీ ఫ్లోర్ లీడర్గా వ్యవహరించారు. 2019 ఎన్నికలకు ముందు ఆయనకు టీటీడీ పాలకమండలి సభ్యునిగా అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం ఈయన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా జగన్మోహన్రాజు వ్యవహరిస్తున్నారు.అయితే ఇటీవల ఆయనకు రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పడంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు మరొకరికి ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో రాయలసీమ స్థాయిలో బలిజ సామాజిక వర్గంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన సుగవాసి కుటుంబానికి అన్నమయ్య జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలనే అభిప్రాయానికి టీడీపీ అదిష్టానం వచ్చినట్లు తెలుస్తోంది. కడప జిల్లా అధ్యక్షుని విషయమై ఐవీఆర్ఎస్ కాల్లలో ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జ్ భూపేశ్ రెడ్డి గురించి అభిప్రాయం సేకరించింది. అయితే అన్నమయ్య జిల్లా విషయాని వస్తే కేవలం సుగవాసి ప్రసాద్ బాబు గురించి మాత్రమే అభిప్రాయం సేకరించారు. దీంతో ఇక ప్రసాదబాబు ఎన్నిక లాంఛనమేనని ఆయన వర్గీయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

# ఉద్యమంలా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత :జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):**

కూడేరు మండల కేంద్రంలో శనివారం అక్టోబర్ నెల థీమ్ క్లీన్ ఎయిర్ (గాలి నాణ్యతను పెంచుదాం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకుందాం)తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముందుగా కడదరకుంట రోడ్డులోని భగవతి ఫంక్షన్ హాల్ నుంచి మెయిన్ రోడ్డు వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎంపీ, జిల్లా కలెక్టర్ ప్రారంభించి.. విద్యార్థినీవిద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కారు.ఈ కార్యక్రమంలో స్టేట్ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పి.భవాని రవికుమార్, సర్పంచ్ లలితమ్మ, డిఎఫ్ఓ గురు ప్రభాకర్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, డ్వామా పిడి సలీం భాష, డిఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఈఓఆర్డీ రాధాకృష్ణ, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, సిఐ రాజు, ఎంఈఓలు ఎండి.గౌస్, సాయికృష్ణ, ఎపిఎం ఫిలిప్స్, ఏపిఓ పోలేరయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ దీప, విద్యార్థినీవిద్యార్థులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీ, జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇక్కడ వర్మీకంపోస్టు తయారు చేయాలని, అమ్మకాలు చేపట్టాలని, నిత్యం నీరు పెట్టాలని, నాడర్ ఫిట్స్ ను ఉపయోగించాలని ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదనంతరం అక్కడే ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటారు.

అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో మానవహారం, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఆ తరువాత అక్కడే ఎంపీ, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి, సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఎస్ఈ కార్యాలయం డిఈఈ రామకృష్ణ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ యోజన పథకం, పీఎం కుసుమ్ పథకం కింద కలిగే లబ్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



### ప్రతి ఒక్కరూ కాలుష్యం లేని బ్యాగులను వాడాలి

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో గొప్ప మనసుతో మొదలుపెట్టి నిర్వహిస్తున్నారన్నారు. దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ లో ఆంధ్రప్రదేశ్ ఈ సంవత్సరం మొట్టమొదటి స్థానంలో రావడం అనేది ఎంతో గర్వకారణం అని, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడం ఎంతో గొప్పదని, ఇది జిల్లా కలెక్టర్, అధికారుల పనితనాన్ని గుర్తుచేస్తుందన్నారు. అనంతపురం వెనుకబడిన జిల్లా కాదని, అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టిస్తామనేది స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణతో అందరికీ చూపించగలిగామన్నారు. ఈ కార్యక్రమం అమలుతో పరిసరాలు బాగుండాలని, అప్పుడే సమాజం బాగుంటుందని, సమాజం బాగుంటే రాష్ట్రం బాగుంటుందని, దాని ద్వారా దేశం బాగుంటుందనే ఆలోచనతో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. మన ఆరోగ్యం మన ఇంట్లో ఉందని, మన ఇళ్లను మనం శుభ్ర పరుచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్యం లేని బ్యాగులను వాడాలని, ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటుకోవాలన్నారు. చెట్లు పెంచే కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని, ఇందులో ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద లబ్ధి చేకూర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయన్నారు. ఈ పథకం కింద ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని, దీనిపై అవగాహన కల్పించాలన్నారు.

### చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ నెల థీమ్ క్లీన్ ఎయిర్ తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. జిల్లాలో 9 శాతం మాత్రమే చెట్లతో ఉన్నాయని, మిగిలిన అన్ని ఓపెన్ గా ఉన్న భూములు ఉన్నాయని, చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లాలో సుమారు 25 లక్షల జనాభా ఉందని, ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టుని కాపాడినట్లైతే 25 లక్షల చెట్లు ప్రతి సంవత్సరం పెంచగలుగుతామని, అలా చేస్తేనే కార్యక్రమం ముందుకు వెళుతుందన్నారు. గౌరవ రాష్ట్ర



ముఖ్యమంత్రి కూడా జిల్లాలో రెండు రకాల కార్యక్రమాలు టేకప్ చేయాలని చెప్పారని, అందులో జిల్లాలో వాటర్ కన్జర్వేషన్ కింద వర్షం ద్వారా వచ్చిన నీటిని రిజర్వాయర్లు, ట్యాంకులలో నిల్వ చేసుకోవడం చేయాలని, రెండవది చెట్లను నాటాలన్నారు. క్లీన్ ఎయిర్ రావాలంటే చెట్లనునాటి ఆక్సిజన్ పెంచుకోవాలని, మనం చేసిన కార్యక్రమాల్లో దుమ్ము బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. గతంలో కంటే ఇప్పుడు ఉష్ణోగ్రత పెరిగిందని, మన పిల్లలు బతకాలంటే ఖచ్చితంగా చెట్లను నాటాలని, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీ ఇవ్వడం జరుగుతోందని, సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం ద్వారా ప్రతినెల కరెంట్ బిల్లు తగ్గిపోతుందన్నారు. పొదుపు సంఘాల సిబ్బంది కూడా దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకం గురించి గ్రామాల్లో అందరికీ తెలియజేయాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో తయారుచేసే ఎరువులను కూడా అందరూ తీసుకెళ్లాలని, అందరికీ ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా స్టేట్ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పి.భవాని రవికుమార్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద పరిశుభ్రత కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ చేపట్టాలన్నారు. చెట్లను బాధ్యతగా నాటాలని, వాటిని కాపాడుకోవాలని సూచించారు.అనంతరం డిఆర్డీఏ కింద స్త్రీనిధి రుణాలు చెల్లించు కాలం, నెల వాయిదా వివరాలుకు సంబంధించిన పోస్టర్ ను ఎంపీ, జిల్లా కలెక్టర్







ఆవిష్కరించారు. ఆ తరువాత క్లాత్ బ్యాగ్ లను, మొక్కలను పంపిణీ చేశారు. క్లాప్ మిత్రలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగని సురక్షితంగా జరుపుకోండి

## - ఎస్ ఐ డి.రమేష్ బాబు

**అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా,విక్రయించినా చర్యలు తప్పవు"- సిఐ సత్యనారాయణ**

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)**



రామసముద్రం పోలీస్ స్టేషన్లో మదనపల్లి సిఐ సత్యనారాయణ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.దీపావళి పర్వదినం సందర్భంగా రామసముద్రం మండల పరిధిలోని ప్రజలందరికీ పోలీసులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్వదినాన్ని ఆనందంగా మరియు భద్రంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. పటాకులు కేవలం సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే కాల్చాలని హెచ్చరించారు.రహదారులపై,దేవాలయాలు,పాఠశాలలు, పెట్రోల్ బంకులు, ఆసుపత్రుల సమీపంలో పటాకులు కాల్చరాదు.చిన్నపిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే పటాకులు కాల్చాలని ప్లాస్టిక్ లేదా ఇతర వ్యర్థాలను కాల్చడం వల్ల కాలుష్యం మరియు ప్రమాదాలు జరుగుతాయన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదు ం పోలీసులు కఠినంగా తనిఖీలు నిర్వహిస్తారు.ఎటువంటి ప్రమాదం లేదా అగ్నిప్రమాదం గమనించిన వెంటనే పోలీస్ లేదా అగ్నిమాపక శాఖాధికారులుకు సమాచారం అందించాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు పోలీసు శాఖకు సహకరించాలి.దీపావళి పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని అందరికీ విజ్ఞప్తి చేశారు.సత్యనారాయణ గారు,సర్కిల్ ఇన్స్పెక్టర్,డి. రమేశ్ బాబు, సబ్-ఇన్స్పెక్టర్ తరఫున ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# రైతు సంక్షేమానికి మరో అడుగు

**: కోనయపాలెంలో రైతు నేస్తం, క్రాప్ లోన్స్ పంపిణీ**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం కోనయపాలెం గ్రామంలో రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం మరియు క్రాప్ లోన్ పంపిణీ కార్యక్రమం శనివారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు.
కార్యక్రమంలో కోనయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, కూటమి నేతలు, గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కింద ఆరుగురు రైతులకు, క్రాప్ లోన్ల కింద నలుగురు రైతులకు కలిపి రూ. 60 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అంతేకాకుండా, గేదలు మరియు గొర్రెల 60 యూనిట్ల కోసం రూ.3 కోట్ల నిధులు కోనయపాలెం వ్యవసాయ సహకార సంఘానికి మంజూరు చేసినట్టు ప్రకటించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, పశుపోషణ రంగం మరింత బలోపేతం కానుంది. ఈ నిధుల మంజూరు లో ముఖ్యపాత్ర పోషించిన కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం కు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు.
ఆమె మాట్లాడుతూ: "రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి గ్రామ రైతు కుటుంబం ఆర్థికంగా బలపడేలా చర్యలు కొనసాగుతాయి," అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఆనందంగా స్వీకరించి, రైతు సంక్షేమానికి నిబద్ధతతో పని చేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జీఎస్టీ సంస్కరణలతో వాహన రంగానికి ఊతం

## -డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**

వాహన రంగానికి జీఎస్టీ (వస్తు మరియు సేవల పన్ను) సంస్కరణలు కొత్త ఊపునివ్వ నున్నాయని డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం పేర్కొన్నారు. శనివారం నాడు కలెక్టరేట్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్స్ స్టాల్ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:ప్రయాణికుల మరియు వస్తువు ల రవాణా వాహనాలపై ఉన్న జీఎస్టీ 28% నుండి 18% కి తగ్గించబడ్డందున, వాహనాలు ఇప్పుడు తక్కువ ధరలకు లభ్యమవుతున్నాయని తెలిపారు. ట్రాక్టర్లపై పన్ను 12% నుండి 5% కి తగ్గిందని, ఇది రైతులకు ఉపశమనాన్ని కలిగిస్తుందని చెప్పారు.రవాణా వాహనాల విడిభాగా లు, టైర్లు, ఉపకరణాలపై ఉన్న జీఎస్టీ కూడా ల28% నుండి 18%లికి తగ్గించబడినట్లు వివరించారు. ఈ జీఎస్టీ సంస్కరణల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, షాపింగ్ ఉత్సవాలు వంటివి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీవోలు ఆర్.ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల "శ్రీ త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** స్థానిక నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు నాయి బ్రాహ్మణ మూలపురుషుడు శ్రీ ధన్వంతరి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ విచ్చేశారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, మల్లుగాళ్ల విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి స్వామికి అభిషేకం, అర్చనలు, హోమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లోనూ రాణించాలని, ప్రభుత్వం కూడా నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఆదరణ పథకం ద్వారా లోన్ కు అప్లై చేసుకున్న నాయి బ్రాహ్మణులకు బీసీ కార్పొరేషన్ తరపున కావలసిన కుర్చీ తదితర పరికరాలు అందజేస్తుందని, మరియు ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఇస్తున్నారని, భజన మండలి, మరియు కళ్యాణకట్టలో నాయి బ్రాహ్మణ సోదరులకు 20 వేల నుంచి 25 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, చంద్రబాబు నాయుడు చొరవతో తిరుపతి, శ్రీశైలం దేవస్థానంలో పాలకమండలి సభ్యులుగా నాయి బ్రాహ్మణులు ఉండాలని హక్కు కల్పించి జీవో ఇచ్చింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ధన్వంతరి జయంతిని ప్రభుత్వం తరఫున నిర్వహించాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా మల్లుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ధన్వంతరి గురించి ఇప్పటితరంలో చాలా మందికి తెలియదని, ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందర్భాల్లో వినిపిస్తుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి అంటే ఆరోగ్య దేవత. సాగర మథనం తర్వాత ధన్వంతరి స్వామి ఒక చేతిలో అమృత భాండాన్ని, మరో చేతిలో శంఖాన్ని, ఇంకో చేతిలో చక్రాన్ని, ఇంకో చేతిలో జలౌకా ధరించి దర్శనమిచ్చినట్లు పురాణాలలో పేర్కొనబడిందన్నారు. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టినరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఆయుష్ శాఖ నంద్యాల మరియు ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించి కీళ్లనొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పి, గ్యాస్ ట్రబుల్ తదితర వ్యాధులకు ఉత్తముగా ఆయుర్వేద మందులను డా. యశోదర సీనియర్ మెడికల్ ఆఫీసర్, డా. సుబ్రహ్మణ్యం, నాగరాజు సిబ్బంది ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. అనంతరం నంద్యాల జిల్లాలో వైద్య రంగంలో పని చేయుచున్న ఆయుర్వేద, హోమియోపతి వైద్యులకు మరియు వాయిద్యకారులకు మరియు వివిద రంగాలలో వుండి నాయిబ్రాహ్మణ అభివృద్ధికి కృషిచేస్తున్న పెద్దలకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం. శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

# చిత్తశుద్ధి ఉంటే టిడ్కో ఇళ్లు పూర్తి చేయించాలి

**అభిరుద్ది పనులు అడ్డుకుంటున్నది మీరు కదా -నగర మేయర్ మహమ్మద్ వసీం**



**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** టిట్కో ఇళ్లు వద్దకు మూడు నెలలకు ఒకసారి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెళ్లి టిడ్కో ఇళ్ళు 6 నెలల్లో పూర్తి చేయిస్తానని మాటలు చెపుతుంటారని చిత్తశుద్ధి ఉంటే టిడ్కో ఇళ్లు పూర్తి చేయించి లబ్ధిదారులకు అందించాలని మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. మేయర్ మహమ్మద్ వసీం శనివారం తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగ్గుపాటి ఐదేళ్ల వైసీపీ పాలనలో టిడ్కో ఇళ్లు పట్టించుకోలేదని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాస్తవానికి 16 నెలల కూటమి పాలనలో మీరు ఒక్క ఇటుక అయినా వేశారా, ఒక్క కాలువ అయినా ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. మార్చి లోపు టిడ్కో ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందిస్తే దగ్గుపాటి ప్రసాద్ ను మేమే సన్మానిస్తామన్నారు. అదే విదంగా వైసీపీ హయాంలో డబ్బులు వసూలు చేసి లబ్ధిదారుల పేర్లు మార్చారని దగ్గుపాటి మాట్లాడుతున్నారని అధికారంలో ఉన్నది మీరే కదా విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. 16 నెలల పాలనలో దగ్గుపాటి ప్రసాద్ ఎక్కడికి వెళ్లినా అవి చేస్తాం ఇవి చేస్తాం అని మాటలు చెపుతున్నారు తప్పా నగర అభిరుద్ధికి చేసింది ఏమి లేదని ఆయన విమర్శించారు. తమ పాలక వర్గం నగరంలో అభిరుద్ది పనులు చేపట్టేందుకు కౌన్సిల్ లో ఆమోదించి టెండర్లు సైతం పూర్తి చేసినా ఆ పనులు జరగకుండా అధికార పార్టీ నేతలు అడ్డుపడుతున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కాంట్రాక్టర్లకు భరోసా ఇచ్చి 18 నెలల కాలంలోనే బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు బ్రిడ్జి నిర్మాణాలు కూడా చేపట్టి పనులు పూర్తి చేయించారని, గుత్తి రోడ్ నిర్మాణంతో పాటు అనేక పనులు పూర్తి చేయించారన్నారు. 16 నెలల పాలనలో ప్రజలను మభ్యపెట్టే మాటలు తప్పా ఒక్క అభిరుద్ది పని అయినా పూర్తి చేయించావా అని ఆయన ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించారు. అదే విధంగా దగ్గుపాటి ప్రసాద్ పదే పదే వైసీపీ హయాంలో నాశనం చేశారని మాట్లాడుతుంటారని నగరంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి, ప్రవేట్ స్థలాలు కబ్జాలు చేస్తూ, నగర అభిరుద్దిని అడ్డుకుంటు ఎవరు నాశనం చేస్తున్నారో ప్రజలు అంతాగమనిస్తున్నారన్నారు. 16 నెలల పాలనలో నగరంలో రోడ్డు అన్ని గుంతలుపడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. నగర అభిరుద్ది కోసం ఎన్ క్యాప్ నిధులు విడుదలైన పనులు ప్రారంభించకపోవడం దురదృష్ట కరమన్నారు. నగర అభిరుద్ధికి తమ పాలక వర్గం ఎప్పుడూ సహకరిస్తుందని, త్వరలో జరిగే కౌన్సిల్ సమావేశంలో కూడా పలు అభివృద్ధి పనులను ఆమోదిస్తామని, ఆ పనులు పూర్తి చేయించే బాధ్యత ఎమ్మెల్యే దేనని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు నరసింహులు, ఇషాక్, కమల్ భూషణ్, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు చింతకుంట మధు, సుబ్బయ్య, నాగార్జున రెడ్డి, రామచంద్ర, కుళ్ళాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి కార్తీకమాస ఉత్సవాలు...

**భక్తులకు నిరంతర దర్శనాలు... -ప్రత్యేకంగా సోమవారం జలహారతి...ఈఓ శ్రీనివాస రెడ్డి**



**మహానంది, అక్టోబర్18, (రిపబ్లిక్ న్యూస్).** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 నుండి నవంబర్ 20వ తేదీ వరకు కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ కార్తీక మాస ఉత్సవాలలో పాల్గొనే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కార్తీకమాసంలో భక్తులకు ఉదయం నాలుగు గంటల 30 నిమిషాల నుండి రాత్రి 10:30 వరకు నిరంతర దర్శనాలు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకొనుటకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి లైటింగ్ ఏర్పాట్లు చేస్తామన్నారు. క్యూలైన్లలో దర్శనాల కోసం వేచి ఉండే భక్తుల కోసం తెల్లవారుజామున 4:30 నుండి 8 గంటల వరకు పాలు, ఎనిమిది గంటల నుండి 12:30 వరకు ఉచిత ప్రసాద వితరణ, బిస్కెట్, త్రాగునీరు ఏర్పాట్లు చేస్తామన్నారు. క్షేత్రంలో ఆది సోమవారాలతో పాటు కార్తీక పౌర్ణమి కి భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు ప్రత్యేక శానిటేషన్ సిబ్బందిచే ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మాసంలో ప్రతి సోమవారం సాయంత్రం గంగా జల హారతి కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల కోసం ప్రతిరోజు మధ్యాహ్న 12:30 నిమిషాల నుండి నాలుగు గంటల వరకు పరిమితి లేకుండా ఉచిత నిత్యాన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు విశ్రాంతి తీసుకొనుటకు పోచా విశ్రాంతిభవనం నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. నవంబర్ 18వ తేదీ క్షేత్రంలో లక్ష బిల్వార్చన, 19వ తేదీ లక్ష కుంకుమార్చన శాంతి కల్యాణము దాతలచే నిర్వహించబడును అన్నారు. మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం క్షేత్రానికి వచ్చే భక్తుల కు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు మరియు ప్రత్యేక సిబ్బందిచే క్షేత్రం అంత నిఘా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఆలయఇన్స్పెక్టర్ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో బ్యాగ్‌ను కనిపెట్టి

# బాధితునికి అప్పగించిన పోలీసులు

**పోలీసులకు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపిన ఫిర్యాదిదారుడు**

**వన్ టౌన్ పోలీస్ వారిని అభినందించిన ఉన్నతాధికారులు**



**నంద్యాల క్రైం, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని నడిగడ్డకు చెందిన షేక్ రహిమాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి కోయిలకుంట్ల వెళ్లడానికి నడిగడ్డలో ఆటో ఎక్కి ఆర్టీసి బస్ స్టాండ్ వద్ద దిగిన తర్వాత, ఆటో వెళ్లిపోయింది. అయితే, ఆ ఆటోలో తన భార్యకు చెందిన హ్యాండ్ బ్యాగ్ మరిచిపోయారు. అందులో దాదాపు 8 తులాల బంగారు నెక్లెస్, 1 తులం మాటిలు, మొత్తం 9 తులాల బంగారు నగలు ఉన్నట్లు ఫిర్యాదిదారుడు షేక్ రహిమాన్ తెలిపారు. క్రైమ్ టీమ్ సభ్యులు కలిసి ఆర్టీసి బస్ స్టాండ్‌లోని సిసిటివి కెమెరాలు అలాగే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోని కెమెరాలు పరిశీలించి ఫిర్యాదుదారుడు ప్రయాణించిన ఆటోను గుర్తించి, ఆ ఆటో విశ్వనగర్, నంద్యాల టౌన్ కు చెందిన మాబు హుస్సేన్ కు చెందినదని నిర్ధారించారు. అనంతరం ఆటోలో ఉన్న బంగారు నగల బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని సుమారు సాయంత్రం 8 గంటల సమయంలో ఫిర్యాదుదారుడు రహిమాన్‌కి అప్పగించారు. ఈ సంఘటనలో వెంటనే స్పందించి, ఆటోను ట్రేస్ చేయడంలో కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ రమణ, హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, అలాగే కానిస్టేబుల్స్ అమీర్, గురుశేఖర్‌లను మా ఉన్నతాధికారులు అభినందించారు. ప్రయాణికులందరికీ ఈ మధ్యకాలంలో బస్సుల్లో చోటు చేసుకుంటున్న దొంగతనాల దృష్ట్యా, ప్రయాణ సమయంలో, దిగేటప్పుడు తమ విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానాస్పద సమాచారము లేదా సంఘటనలు గమనించినట్లయితే, వెంటనే పోలీసు శాఖకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.

## జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లో

# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ





**నంద్యాల క్రైం, అక్టోబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లు సర్కిల్ ఆఫీస్ ఎస్‌డిపిఓ ఆఫీసు, హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలు, మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, డిసిఆర్‌బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించి చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

# మహా "నందీ" శ్వరుడికి మహా ప్రదోషకాల అభిషేకం

**- సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు**

**- నందీశ్వర అభిషేకంలో పాల్గొన్న భక్తులు**







**మహానంది, అక్టోబర్ 18,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలోని మహానందీశ్వర స్వామి గర్భాలయం ఎదురుగా కొలువైన శ్రీ నందీశ్వర స్వామికి ఆశ్వీయుజ బహుళ త్రయోదశి, మహాప్రదోషం(నందిప్రదోషం) సందర్భంగా శనివారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ఆలయ ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, పండితులు, అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు చేశారు. నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన వేలాది మంది భక్తులు భక్తులు నందీశ్వర అభిషేకం తిలకించి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ ఇన్చార్జ్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, వేదపండితులు అర్చకులు రఘు శర్మ, జనార్ధన శర్మ, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

ప్రజా రిపబ్లిక్



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో జోరుగా ప్రచారం

## నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 18 ప్రజా రిపబ్లిక్ న్యూస్** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ డివిజన్ పరిధిలో స్థానిక బంజారా కాలనీలో ఇంటికి వెళ్లి వారితో ఎన్నికల గురించి ప్రస్తావించి డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన లిడివిజన్ ఇంచార్జ్ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు సంజీవ్ నాయక్ మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ సర్పంచులు చన్ బసప్ప,ఇంకటేశం,రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ భూపాల్ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్ నాయకులు మల్గొండ పవన్ పాటిల్, మచ్చేందర్, ప్రశాంత్ సాగర్, ప్రమోద్ గౌడ్ రవి పాటిల్, స్థానిక బూత్ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లు మా హక్కు

## ఇస్నాపూర్ చౌరస్తాలో బీసీ బందు కార్యక్రమంలో

## పాల్గొన్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్

### గల్లి గల్లి లో లొల్లి పెట్టి కుట్రలను చేధించి రిజర్వేషన్లు సాధించుకుంటాం..






**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 18 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో నీలం మధు మాట్లాడితూ
.మేమంతో మాకంత అంటూ గత ఎన్నికల ముందే గొంతెత్తినం..కాంగ్రెస్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేని బీఆర్ఎస్, బీజేపీ..తమ పార్టీలు గల్లంత్తుయతాయనే అడ్డంకులు...ఆ రెండు పార్టీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు...మా హక్కులు సాధించే వరకు పోరాటాన్ని విశ్రమించం....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ వర్గాల సంపూర్ణ మద్దతు...
ఇస్నాపూర్ లో రాస్తారోకో...బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున్న పాల్గొన్న కాంగ్రెస్, బీసీ శ్రేణులు..
స్వచ్ఛందంగా మూతపడ్డ వ్యాపార సముదాయాలు..జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు తీసుకునే హక్కు మాకుంది అని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ బంద్ లో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో ఆయన బీసీ మహనీయుల, బీసీ నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీ వర్గాలతో కలిసి ఇస్నాపూర్ చౌరస్తాలో జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించారు.
ఈ బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ తమ వ్యాపార సముదాయాలను మూసివేశారు.
ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంటే ఓర్వలేని కొన్ని పార్టీలు ఆ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కామారెడ్డి లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ కి కట్టుబడి రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టసభలో బిల్లులు ఆమోదించగా, బీఆర్ఎస్, బీజేపీలు దీనిని ఓర్వలేక అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు అమలైతే తమ పార్టీల స్థానాలు తెలంగాణ లో గల్లంతవుతాయనే భయం రెండు పార్టీలకు పట్టుకుందని విమర్శించారు.నిజంగా బిజెపి పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రపతి, గవర్నర్ల దగ్గర బీసీ బిల్లు ఆమోదింపచేసి పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో పెట్టి మాట్లాడాలని సవాల్ విసిరారు.
రెండు పార్టీల కపట నాటకాలను బీసీ బిడ్డలు గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ బీసీలమంతా గల్లీ గల్లీలో లొల్లి పెట్టి కుట్రలను చేధించి మా రిజర్వేషన్లనుసాధించుకుంటామన్నారు. ఆ రెండు పార్టీల కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని పేర్కొన్నారు.
గత ఎన్నికల ముందు 'మేమంతో మాకంత' అని గళమెత్తి పోరాటం షురూ చేశానని గుర్తు చేశారు.బీసీల ఐక్యత, సామాజిక న్యాయం కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపుకుని బీసీ పోరాటాన్ని ఉధృతం చేసి మాన్యాయమైనహక్కులనుసాధించుకుంటామని స్పష్టం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాజకీయంగా న్యాయం చేసేందుకు ప్రయత్నించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సమాజమంతా అండగా నిలుస్తుందన్నారు.మనన్యాయబద్ధమైన రిజర్వేషన్ల హక్కులను సాధించుకునే వరకు ఈ పోరాటం కొనసాగిద్దామని ఆయన బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా %అత్బఎ% అధ్యక్షులుకోల్కురినరసింహారెడ్డి, ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ గౌడ్, పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీశైలం, టీపీసీసీ ప్రోటోకాల్ మెంబెర్ ఆదిత్య రెడ్డి, టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, మాజీ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సుంకరి రవీందర్, ముత్తంగి అశోక్, ఎంఆర్పీఎస్ నాయకులు గడ్డ యాదయ్య, లింగం, మైలారం పాండు, శ్రీనివాస్, రజక నాయకులు వెంకటేష్, సంజీవ, మైనారిటీ నాయకుడు ఖదీర్, ఎట్టెయ్య, మన్నె రాజు, బీసీ సంఘాల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు, టీఎంపీఎస్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజలు తదితరులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు..

# తాండూరు బంద్ విజయవంతం

## బీసీ రిజర్వేషన్ సాధన కోసం స్వచ్ఛందంగా బంద్ చేసిన వ్యాపారస్తులు

## చట్టసభలో ఆమోదం పొందే వరకు బిసి పోరాటం -బిసి నాయకుల డిమాండ్




**తాండూరు అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**
42% బీసీ రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బందులో భాగంగా తాండూరు లో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో బీసీ సంఘం తాండూరు కన్వీనర్ రాజకుమార్, నాయకులు ఈడిగి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బందు కొనసాగుతుంది..బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా రాజకీయ పార్టీలు, బీసీ ఐకాస పిలుపు మేరకు తాండూరు వ్యాప్తంగా బంద్ నిర్వహించారుఆర్టీసీ బస్టాండ్లు నిర్మానుషంగా మారాయి.. బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. బందుకు ముందుగానే పిలుపునివ్వడంతో ప్రయాణికులు చాలావరకు బస్ స్టేషన్లకు రావడం లేదు. బందుకు కాంగ్రెస్, భాజపా, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐ, ఏం ఎంఎం ,విప్లవ పార్టీలు ఎమ్మార్పీఎస్, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించగా.. బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపుతూ జేఏసీ ఆధ్వర్యంలో రిజర్వేషన్లు అమలు చేయాలంటూ అన్ని రాజకీయ పార్టీలు బందులో పాల్గొన్నాయి. వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు, విద్యాసంస్థలు,




మూసివేశారు....
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మరియు పలువురు రాజకీయ బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బంధు విజయవంతమని అన్నారు. చట్టసభలలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఇదే ధోరణి తరహా పార్లమెంటులో పోరాటం చేయాలని అన్నారు. ఈ పార్లమెంటు శీతాకాల సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదం అయ్యేటట్లు పార్టీలకతీతంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొనిరావాలని అన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమ పోరాటం కొనసాగించాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు ,
ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు రాజుగౌడ్, నాయకులు డా. సంపత్ కుమార్, బీసీ కమీషన్ మాజీ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివా స్ చారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, నాగారం మల్లేశం. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, కార్యదర్శి జంటు పల్లి వెంకట్, ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్, టీజేఎస్ ఇంచార్జ్ సోమ శేఖర్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ ఫ్లోర్ లీడర్ లింగదళి రవికుమార్, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజా,బాల్ రెడ్డి, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాజుల మాధవి, కావలి సంతోష్ కుమార్, వివిధ సంఘాల నాయకులు, ఏరం శ్రీధర్, రమేష్ బీసీ యువకులు
బీసీ సంఘం నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కులను సాధించుకుందాం

## యాలాల మండల బీసీ నాయకులు -బంద్ కు సంపూర్ణ మద్దత్తు




**యాలాల అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)** బీసీ లకు 42 శాతం రిజర్వేషనులను సాధించుకుందామని ఇందుకోసం బీసీ లందరు కలిసికట్టుగా 42 శాతం రిజర్వేషన్లను సాధించుకుందామని ఇందుకోసం శనివారం యాలాల మండల కేంద్రం లో రిజర్వేషన్ల సాధనకు తెలంగాణా బంద్ కు యాలాల మండల బీసీ నాయకులు సంపూర్ణ మద్ధతు తెలుపుతూ మండల కేంద్రం లో బందు ను పాటించారు. ఈ బందుకు వ్యాపారస్థులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఆటో నాయకులు, అన్ని కుల సంఘాలు, రాజకీయ పార్టీ లు యువకులు తదితరులు స్వచ్ఛందంగా ఈ బందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు ప్రభుత్వ పాఠశాల లను, ప్రభుత్వ కార్యాలయాలను, దుకాణాలను మూయించారు. ఈ సందర్భంగా నాయకులు బందు కు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ బందు లో నాగారం పాండు గౌడ్, ఆకుల శివకుమార్, జంగం యాదగిరి, భాస్కారాచారీ, అన్నారం రాజు, బాయిమీది అశోక్, వెంకటేష్, గాండ్ల రాఘవేందర్, పగిడ్యాలా రమేష్ బషీర్, ప్రవీణ్, మల్లేష్,శివ, మల్లి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్మ గ్రామంలో దండారి ఉత్సవాల్లో

## పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.





**రిమ్మ 18 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో ఆదివాసిల దండారి ఉత్సవంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. రిమ్మ గ్రామంలో ఉన్న ఆదివాసిల గ్రామ పెద్దలు ఆదివాసి సాంస్కృతి,సంప్రదాయల ప్రకారంగా డప్పు వాయిద్యాలతో గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికారు.గ్రామ పటేల్ ఆదివాసీల యొక్క సాంస్కృతి,సాంప్రదాయా ల గురించి ఎస్పీకి వివరించడం జరిగినది. తదనంతరం దండారి ఉత్సవాల్లో పాల్గొని డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు చాలా ప్రత్యేకమైనవని, చదువుతోపాటు వాటిని కూడా పరిరక్షించుకోవాలని ఆయన అన్నారు. తర్వాత గ్రామస్తులు పెద్దలు అందరూ కలిసి ఎస్పీ అఖిల్ మహాజన్ కు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ దండారి ఉత్సవంలో ఎస్పీతోపాటు ఏఎస్పి, ఇచ్చోడ సిఐ రాజు, సిరికొండ ఎస్సై పూజ, ఏఎస్ఐ మరియు గ్రామస్తులు పటేల్ సిడం. శంకర్, ప్రవీణ్ పటేల్ (మేడిగూడ),మార్సుకోలా అమృత్ రావు ( మహాజన్) పెందూర్. ప్రసాద్ ప్రసాద్( దేవరి), మాజీ ఎంపీపీ అమృత్ రావ్, మాజీ సర్పంచ్ పెందూర్.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల స్వర్ణకార సంఘ జిల్లా అధ్యక్షుడి ముగాలామారుతి ని

## సన్మానించిన జగిత్యాల్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ డా.బోగ శ్రావణి



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 18, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మూగళ మారుతి జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడి ని జగిత్యాల్ బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బోగా శ్రావణి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాము ఇచ్చి అభినందిచ్చారు . ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల్ నియోజకవర్గం డా.బోగ శ్రావణి శనివారం ఆయనను స్వగృహంలో కలసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి, రాయికల్ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ,కునారపు భూమేష్,సామల్ల సతీష్, పటేల్ రాము,తోగిటి లక్ష్మీనారాయణ,ఏనుగు రవీందర్,తోకల రాజేందర్, కిషోర్,బూర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలం లో బంద్ సంపూర్ణము



**రాయికల్ పట్టణం, అక్టోబర్18, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీసీ ఐకాస చైర్మన్ ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ లో పాల్గొన్నారువిద్య సంస్థలు వ్యాపార సంస్థలు పెట్రోల్ బ్యాంకులు




సినిమా హాల్ పాన్ టేలలు కూరగాయలు మార్కెట్ అలాగే స్వచ్ఛంధంగా బంద్ పాటించాయి ఈ బందులో టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్ సంబంధించిన కార్యకర్తలు దగ్గరుండి సైకిల్ మోటార్లపై ర్యాలీగా నిర్వహించి ఇది మన కోసం బీసీలు అంత ఐక్యత ఉండాలని బీసీలు అనేటివి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని 42శతము దీనికి కోర్టులు సమ న్యాయం చేయకుండా బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఉన్నతమైన న్యాయస్థానాలు బీసీల పట్ల చిన్నచూపు ఉందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుండి జగిత్యాల బ్లాక్ ప్రెసిడెంట్ గోపి రాజిరెడ్డి రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రమేష్ టిఆర్ఎస్ పార్టీ పట్టనా అధ్యక్షులు ఎలిగేటి అనిల్ శ్రీరాముల సత్యనారాయణ బాత్తిని భూమయ్య 7 వార్డుకాంగ్రెస్ నాయకుడు దువాక రెడ్డి మైనార్టీ నాయకులు మున్ను బాయ్ చంద రమేష్ హనుమాన్ దేవాలయం చైర్మన్ దాసరి గంగాధర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు మాజీ ఉపసర్పంచ్ బాపూరావు నరసయ్య సాయికుమార్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి ఇటిక్యాల రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొల్లూరు వేణు తలారి రాజేష్ లు తదితరులు అధికంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలుఎక్కువ గా పాల్గొగా బిజెపి కార్యకర్తలు తక్కువగా కనపడ్డారు బందు మాత్రం రాయికల్ మండలము లొ సంపూర్ణము

## ఉప ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 19 ప్రజా రిపబ్లిక్ న్యూస్**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ పరిధిలోని పలు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి వారు చేస్తున్న మోసాలను గ్రహించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరారు. వారిని లికూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఎర్రగడ్డ పరిధిలోని బంజారా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాగంటి సునీత గోపీనాథ్ గారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గుర్తించాలని కోరారు. వారితో పాటు స్థానిక నాయకులు, నారాయణఖేడ్ నాయకులు కార్యకర్తలు.

## ఆర్థిక సాయం అందించిన మిద్దెల శ్రీధర్ రెడ్డి



అందోల్ **నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్)**ఎస్ ఎస్ సెక్రెటరీ బేగారి శివయ్య అనారోగ్యంతో ఉందని తెలుసుకున్న గ్రామ అధ్యక్షులు మిద్దెల శ్రీధర్ రెడ్డి శివన్న ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్యం పరిస్థితి తెలుసుకొని శివయ్యకు నువ్వు ధైర్యం కోల్పోవద్దని నీకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఏవైనా ఇబ్బందులు ఉన్నా గ్రామ అధ్యక్షుడైన నాకు మీ సమస్యల్లి తెలియపరచగలరు నువ్వు కోలు కునే వరకు పార్టీ శ్రేణులు నీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని గ్రామ అధ్యక్షులు మిద్దెల శ్రీధర్ రెడ్డి హామీ ఇచ్చారు కుటుంబ సభ్యులు మీరు మనోధైర్యాన్ని కోల్పోవద్దని మీ కండగా మేమున్నామని వారికి ధైర్యాన్నిచ్చి ఓదార్చారు నీ మందులకు కావలసిన బాధ్యతా మన పార్టీ పరంగా ఎయొక్క కార్యకర్తకి ఎటువంటి ఇబ్బంది వచ్చినా టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఎటువంటి ఇబ్బందులు రాకుండా టిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ఆయన అన్నారు,,,గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మొగు లయ్య పార్టీ కార్యకర్తలకు మన పార్టీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఇలాంటి సమస్యలు వచ్చిన పార్టీ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరడమైనది వారికి పార్టీ తరఫున అన్ని విధాలుగా చేయడానికి పార్టీ కార్యవర్గం సిద్ధంగా ఉన్నారనీ వారు అన్నారు

## పెనుగంచిప్రోలు గ్రామంలో

# వైరల్ ఇన్ఫెక్షన్ కలకలం

### : చిన్నారులు బాధల్లో, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**

గ్రామంలోని పడమట బజార్ డౌన్ సెంటర్ ప్రాంతంలో వైరల్ ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో పది మంది చిన్నారులు బొబ్బలు రావడం, జ్వరంతో బాధపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. బాధిత చిన్నారుల తల్లిదండ్రులు సమాచారం ఇచ్చినప్పటికీ, వైద్య సిబ్బంది నుంచి సరైన స్పందన లేదని ఆరోపిస్తున్నారు. చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు, అక్కడి సిబ్బంది ప్రైవేటు వైద్యుల వద్దకు వెళ్లాలని సూచించడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. వైద్యం కోసం అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తున్న పరిస్థితి ఆర్థికంగా గడ్డు బాదుతున్నట్లు వారు చెబుతున్నారు. గత వారం రోజులుగా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్నా సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేనందుకు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **తల్లిదండ్రుల డిమాండ్:**వీధిలో పారిశుద్ధ్య పనులు తక్షణం చేపట్టాలిఇంటింటికి సర్వే నిర్వహించి బాధిత చిన్నారులకు వైద్య సేవలు అందించాలిప్రభుత్వ వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలిఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి, గ్రామస్తులకు తగిన వైద్య సహాయం అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



### గుడిమళ్ల విశాలాక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్18 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ పట్టణంలోని కాకాని నగర్‌లో శనివారం నాడు గుడిమళ్ల విశాలాక్ష్మి పెద్దకర్మ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. హాస్పిటల్ కమిటీ చైర్మన్‌తో పాటు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే విశాలాక్ష్మి చిత్రపటా నికి పూలమాల వేసి, ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తాను వారి పక్షాన ఉన్నానని, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని హృదయపూర్వ కంగా సాంత్వన పలికారు.

## తెలంగాణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### తెలంగాణ జడ్పిటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఖాది రాబాద్ రమేష్

**ఆందోల్ పతినిధి అక్టోబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర జడ్పిటిసి ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఖాది రాబాద్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ లక్ష్మి సుఖ సంతోషాలతో నిర్వహించుకుంటూ ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా గురి తగు జాగ్రత్తలు ఇంటి పెద్దలు తీసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది కాబట్టి ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సంవత్సరానికి ఒకేసారి వచ్చే వరలక్ష్మి పూజలు నిర్వహిస్తూ భక్తి శ్రద్ధలతో ఉంటూ ఎంతో పవిత్రంగా సుఖ సంతోషాలతో జరుపుకునే పండగ ఈ యొక్క దీపావళి అని గుర్తు చేస్తూ దీపావళి సందర్భంగా బాణాసంచలు కాల్చే సమయంలో చిన్నపిల్లలను జాగ్రత్త తీసుకునే విధంగా తీసుకోవలసిన బాధ్యత కుటుంబ పెద్దలది కాబట్టి అందరూ బాగుండాలి ఎలాంటి ఇబ్బందులకు పాల్పడకుండా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని నా యొక్క విజ్ఞప్తి

# సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

### "సిజెఐ పై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అందోల్ లో నిరసన ర్యాలీ మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి"

### సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ

**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 18 ప్రజా రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం ఎమ్మార్వోకార్యాలయం, వినతి పత్రం అందించిన %ఎతీజాం% నాయకులు,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లిమైసగళ్ళ.బుచ్చేంద్ర మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు అందోల్ మండలం లో నిరసన ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం , ధర్నా నిర్వహించడం జరిగింది. . ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ.బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి గారి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తుభారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల




దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ ... ? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి గారి మీద దాడి ఎందుకు చేశారో ...?సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ,గమనిస్తున్నాని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ గారి మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటిదాడులుమళ్లీపునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని అందోల్ మండలం తహశీల్దార్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర సంతోష్ మాదిగ మాజీ కౌన్సిలర్ అందోల్‌కాశపాక ఇమ్మయ్య ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వడ్డే సుధాకర్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు శైలజ, స్రవంతి, జ్యోతి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా బందు సంపూర్ణం

### పాల్గొన్న బీసీ సంఘాలు, -కాంగ్రెస్,బీఆర్ఎస్, బిజెపి పార్టీల శ్రేణులు





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (రిపబ్లిక్ న్యూస్)**

బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం శనివారం రాష్ట్ర వ్యాప్త బందుకు బీసీ ఐకాస ఇచ్చిన పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బందు విజయవంతం అయ్యింది జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల తో పాటు అఖిలపక్ష నాయకులు అధికార పార్టీ నాయకులు బందులో పాల్గొని తమ మద్దతును తెలిపారు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీతో బందులో పాల్గొనే వాణిజ్య వ్యాపార సంస్థలు పెట్రోల్ బంకులు విద్యాసంస్థలు బంద్ చేపించారు ధర్మారం మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ తో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఉదయం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా కు చేరుకుని వ్యాపార వాణిజ్య ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను హోటళ్లను బందు చేయించారు. మూడు పార్టీల నాయకులు బైకులపై పెద్ద ఎత్తున ధర్మారం అంత కలియ తిరుగుతూ నిరసన ప్రదర్శన చేశారు, అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మూడు పార్టీల నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమాలు ఆయా పార్టీలు వేరువేరుగా చేయగా బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు పార్టీల జెండాలు పక్కన పెట్టి అందరం కలిసికట్టుగా నిరసన చేద్దామనగా అనంతరం మూడు పార్టీల నాయకులు అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో చేసి మానవాహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం వివిధ పార్టీల ప్రధాన నాయకులు బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయాలలో రిజర్వేషన్లు ఉందక వెనకబడి పోతున్నామని వాపోయారు. ఇప్పటికైనా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్, మండల అధ్యక్షుడు చాగంటి కొండయ్య ఆజాద్ యూత్ అధ్యక్షుడు శ్రావణ్ కొత్త నరసింహులు యాదవ సంఘం నాయకులు వేల్పుల నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూప్ల నాయక్ అరిగె లింగయ్య పాలకుర్తి రాజేశం గౌడ్ సూర్యనారాయణ బొల్లి స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజేశం శ్రీనివాస్ కంసాని ఎల్లయ్య బారాస పార్టీ నాయకులు రాచూరి శ్రీధర్ తుమ్మల రాంబాబు ఆవుల శ్రీనివాస్ ఆవుల లత సంధినేని కొమురయ్య నాడం శ్రీనివాస్ కూరపాటి శ్రీను భారతీయ జనతా పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఎం శ్రీనివాస్ దేవి రాజలింగయ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అడ్డుకుంటుంది బిజెపి పార్టీనే : షేక్.ఇమామ్.

**సిరికొండ 18 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** శనివారం సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బంద్ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.ఇమామ్ అన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42% చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సిరికొండ పట్టణంలోని వర్తక వ్యాపార సముదాయాలు స్వచ్ఛందగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధగా డెడికేషన్ కమిటీ, కులగణన, చట్టసభలు శాసనసభ, శాసనమండలిలో చర్చించి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టుకొని రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్రపతికి పంపితే బీసీల నోటికి అందవలసిన ముద్దను కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాజ్యాంగ అధినేతలను, కోర్టులను ప్రభావితం చేసి నేలపాలు చేస్తుందని, తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు దేశ ప్రధానిపై ఒత్తిడి



తీసుకువచ్చి, అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మీకు బుద్ధి చెప్తారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు షేక్.ఇమామ్,మాజీ ఎంపిటిసి బగునురే.మాధవ్ పటేల్,మైనార్టీ చైర్మన్ ఎండి.రంజాన్, ఏఎంసి డైరెక్టర్ ప్రకాష్,నాయకులు షేక్.ఇమామ్,కంచం.లక్ష్మణ్,కుర్మా.సదానందం,గౌర్ల.రాజన్న,ఈశ్ ర్,సాజిత్,బొడ్డు.దత్తు,షేక్.ఆలం,టి.నర్సయ్య,ఎల్లయ్య, రషీద్,టి.రాజు,గురుమూర్తి,లస్మన్న,బొడ్డు.నారాయణ, సంటి. నరసింహులు,ఎండి.ముక్రం,స్.దత్తు,సురేష్,ఎల్లయ్య, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగుపేటలో టపాసుల గోదాంలో భారీ అగ్నిప్రమాదం

### భయంతో పరుగులు తీసిన జనం





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 18 ప్రజా రిపబ్లిక్ న్యూస్**

అందోల్ మండలం సంగుపేట శివారులో ఏర్పాటు చేసిన కటకం వేణుగోపాల్కు చెందిన టపాసుల గోదాంలో శనివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భారీ శబ్దంతో పేలుళ్లు సంభవించగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో అక్కడ పనిచేసేవారు స్థానికులు భయంతో పరుగులు తీశారు. స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. గోదాంలో తగిన జాగ్రత్త చర్యలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.

# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును కలిసిన పిల్లికోటల గ్రామస్తులు.

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ పట్టణ మునిసిపల్ పరిధిలోని 12వ వార్డు పిల్లికోటల్ గ్రామం లో కమ్యూనిటీ భవనం మరియు వైకుంట దామం కి స్థల కేటాయింపు, చేయాలని శుక్రవారం రోజు నా స్థానిక ఎమ్మెల్యే, మరియు మెదక్ ఎం.ఆర్.ఓ, కు ఫిర్యాదు చేయడం జరిగింది.ప్రస్తుతం సర్వే నెంబర్ 1089,1090,లో గల్ల నెంబర్ లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని మెదక్ పట్టణ పరిధిలోని 12వ వార్డులోని పిల్లికోటల్ గ్రామం గత 40 సంవత్సరాలుగా చిట్యాల గ్రామ పంచాయతీ పరిదిలో ఉండేది. గత సంవత్సరాలుగా ప్రస్తుతం మేము మున్సిపాలిటీ పరిదిలోకి మారడం జరిగినది. కానీ ఆ యొక్క గ్రాములో ఒక కమ్యూనిటీ భవనం మరియు -వైకుంతధామం కావాలనీ అధికారుల చుట్టూ తిరిగాము. కానీ మా గ్రామ పరిదిలో ఇటీవల కాలంలో మెదక్ పట్టణం లోని నవపేట కుర్మ సంఘ జిల్లా భవనం కోసం స్థానిక మెదక్ తహశీల్దారు స్థలం కేటాయించారు. ఈ కుర్మ సంఘానికి



కేటాయించినటువంటి భూమి ని తక్షణమే రద్దుచేసి గతంలో మాకు హామీ ఇచ్చినట్టుగా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ విషయం మా యొక్క గ్రామ ప్రజల మనోభావాలను కించపరిచేవిధంగా ఉందని తెలియడానికి చింతిస్తున్నాం. ఎందుకనగా గత 30 సంవత్సరాలుగా మా గ్రామానికి ఒక కమ్యూనిటీ భవనం మరియు వైకుంట దామం కావాలని అందరి నాయకుల చుట్టూ తిరిగిన అది కేవలం ప్రదక్షణాల పరిమితమైంది కానీ ప్రస్తుతం త 30 సంవత్సారలుగా ఏదురు చూస్తున్న మమ్మల్ని మా గ్రామ ప్రజల కలల్ని కించపరిచే విధంగా నిర్ణయం తీస్కోవడం మా గ్రామ ప్రజలను తీవ్ర కలవరపెడుతుంది. ఇప్పడి వరకు మా గ్రామ పరిదిలోని సుమారు 200 ల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం డబుల్ బెడ్రూం, మరియు ప్రభుత్వ ఎం.సి.ఎచ్. మరియు మెడికల్ కోసం కేటాయించారు. అయిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ అప్పటివరకు మా యొక్క గ్రామ అభివృద్ధి అవసరాల కోసం ఒక గుంట స్థలం కూడా కేటాయించలేదు. అందువలన మా యొక్క గ్రామ ప్రజల మనోభావాలని పర్యవేక్షణలోకి తీస్కొని మా గ్రామంలో కమ్యూనిటీభవనం, వైకుంటాదామంనికి స్థల సేకరణ చేసి మా గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఈ శ్రీనివాస్ నాగరాజు రాజు రమేష్ ప్రభాకర్ నర్సింలు ప్రవీణ్ శేఖర్ రాములు వీరికి ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా నాయకులు అస్త్ర గల్లి బాలరాజు మద్దతు ఇవ్వడం జరిగింది.మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కె నేరుగా పత్తి విక్రయించండి

## కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి

## రైతులు మద్దతు ధర పొందండి -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18( రిపబ్లిక్ న్యూస్**
పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని.. మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.టేక్మాల్ మండలంలోని బర్దిపూర్ లో పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లా లో మొత్తం 25939 మంది రైతులు 34903 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని. అంచనా వేశారన్నారు. జిల్లా లో సిద్ధార్థ జిన్నింగ్ మిల్ పాపన్నపేట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పత్తి ధరలు పింజరకం బీబీ మోడ్ 8110, గా పింజరకము బిబి స్పెషల్ 8060 గా,



పింజరకము ఎం ఇ సి హెచ్ 8010 గా ఉన్నాయన్నారు. ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారుపత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు... %రావీజ% లాల వారీగా లోకల్ కమిటీ లను నియమించి..ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారులీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండాజీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారుఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారూ.

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్చేస్తూ ,బీసీ సంఘాలు పిలుపుమేరకు శనివారం అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో బంద్ విజయవంతమైంది ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు ఒకరోజు ముందు దుకాణానికి వెళ్లి బంద పాటించాలని పిలుపు ఇవ్వడంతో శనివారం నా బంద్ విజయవంతమైంది. శనివారం ఉదయం బీసీ సంఘం నాయకులు ఇచ్చోడ లోని వీధులలో తిరుగుతూ , దుకాణాలు తెరవకుండా మూసి వేయించారు బందుకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించిన తో పాటు బాండ్ లో పాల్గొన్నారు .బంధు సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్త రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి నరాల రమణయ్య పెల్లి నరేష్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచకుంటే తమ ఉద్యమము తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు రిజర్వేషన్లు తమ హక్కు అని, రిజర్వేషన్లు అమలుపరిచే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు .దేశానికి స్వతంత్రం వచ్చి 70 గడుస్తున్న ఆర్థికంగా, రాజకీయంగా , సామాజిక రంగాలలో అగ్రవర్ణాలే పెత్తనం కొనసాగుతుందని జనాభాలో 56% ఉన్న బీసీలకు మొండిచేయి దక్కుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు బీసీల ఉద్యమం ఇది ప్రారంభమైందని ఇక ఈ ఉద్యమము దేశవ్యాప్తంగా కొనసాగి దేశంలో బీసీల రాజాధికారం రావాల్సిందని వారు అన్నారు ఈ కార్యక్రమానికి



సంఘీభావం ప్రకటించి రాస్తా రోకో లో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి ,బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి ,ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేల లక్ష్మణ్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పోశెట్టి ,న్యాయవాది దంపాల్ ,ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డిలు బీసీ సంఘం నాయకులు గాడ్జే సుభాస్,,మేరాజ్ అమ్మద్,అబ్దుల్ అజీజ్ ,వెంకటేష్ సామల సుదర్శన్ ,బాలాజీ ,గణేష్, నరాల రవీందర్, బలగం రవి జాదవ్ కిరణ్ ముండే పాండురంగ్, మహదేవ్ న్టే బాబా రావ్ కదా పాన్ పట్టే సుభాష్ ముండే , పాండురంగ్,లక్ష్మణ్ చారీ,,శ్రీనివాస్ తదితరులు పాల్గొని బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు .రిజర్వేషన్ ఉద్యమంలో తమ వంతు పూర్తి మద్దతు, సహకారం అందజేస్తామని బిజెపి కాంగ్రెస్ బీఎస్పీ ధర్మ సమాజ పార్టీ ఎంఐఎం పార్టీలు నాయకులు తెలియపరిచారు బంద్ సందర్భంగా ఏలాంటి అవాచనీయ సంఘటన జరగకుండా ఇచ్చోడ పోలీస్ సిఐ బండారి రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. రాస్తారోకో చేస్తున్న బీసీ నాయకులను, వివిధ పార్టీల నాయకులను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. బస్సులు బందు వల్ల గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ ప్రయాణాలను రద్దు చేసుకొని తిరిగి వెళ్లారు . ప్రైవేట్ విద్యాసంస్థలు బంధ్ సందర్భంగా ఒకరోజు ముందే సెలవు ప్రకటించారు బంద్ కు సహకరించిన వ్యాపార సంఘాలకు, వివిధ పార్టీల నాయకులకు బీసీ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాధికారా సాధనకై బీసీలంతా ఏకమవ్వాలి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల. చంటి.

**బోత్ 18 అక్టోబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల. చంటి అన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42% చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు బోత్ పట్టణంలోని వర్తక వ్యాపార సముదాయాలు స్వచ్ఛందగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధగా డెడికేషన్ కమిటీ, కులగణన, చట్టసభలు శాసనసభ, శాసనమండలిలో చర్చించి అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టుకొని రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్రపతికి పంపితే బీసీల నోటికి అందవలసిన ముద్దను కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాజ్యాంగ అధినేతలను, కోర్టులను ప్రభావితం చేసి నేలపాలు చేస్తుందని, తక్షణమే బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు దేశ ప్రధానిపై ఒత్తిడి తీసుకువచ్చి, అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు.గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల. రాజు, మాజీ వైస్ ఎంపీపీ లింభాజీ,మాజీ ఎంపీటీసీ షేక్.రజియా బేగం,నాజర్ అహ్మద్,కుర్మే. మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్.అబ్రహార్, ఆత్మ డైరెక్టర్ కొట్టాల. గంగారెడ్డి, గడ్డల. నారాయణ, రహీం, ఆబూద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్, మెరుగు భోజన్న, అనిల్ అప్ప, నరసింహదాసు, రవి, అమేర్, యూసుఫ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఉమేష్, ప్రధాన కార్యదర్శి దేవిదాస్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ మొండి వైఖరి

## : టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలారెడ్డి




**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 19 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ మొండివైఖరిని అవలంబిస్తోందని టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలారెడ్డి ఆరోపించారు. శనివారం సంగారెడ్డిలో ఆమె మీడియాతో మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు. ఈ విషయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిసినట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చితేనే అమలు అవుతాయని నిర్మలారెడ్డి పేర్కొన్నారు.

# బిసి సంఘాలు తలపెట్టిన బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ఈరోజు బీసీ సంఘాలు తలపెట్టిన బందుకు ముఖ్యఅతిథిగా గౌరవ డాక్టర్ మైనంపల్లి రోహిత్ మెదక్ ఎమ్మెల్యే సంపూర్ణ మద్దతు ప్రకటించారు దీనిలో భాగంగా ఈరోజు రామయంపేట్ లో తలపెట్టిన బందుకు డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారు పాల్గొన్నారు



# బీసీలు తలపెట్టిన బందుకు పూర్తి మద్దతు ప్రకటించిన

## బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ రాష్ట్ర నాయకులు మురళీధర్ యాదవ్





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**బిసి 42% రిజర్వేషన్ కోసం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద ఈరోజు తెలంగాణ బంద్ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ గారు పాల్గొనడం జరిగింది .....ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ గారు, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ముదిరాజ్ గారు, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# పొన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నిధులు దుర్వినియోగం చేసిన ప్రధానోపాధ్యాయుడు సూర్య ప్రకాష్.

## అటెండర్ జీతభత్యాలను తన సొంత అవసరాలకు వాడుకున్నారు.

## తప్పుడు సమాచారాలు, తప్పుడు లెక్కలు, తప్పుడు రసీదులు సృష్టించారు.



**పొన్న 18 అక్టోబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా నిధులు నిర్వహిన్న సూర్య ప్రకాష్ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్నటువంటి సన్నబియ్యాన్ని పక్కదారి పట్టించారు. విద్యార్థులకు ఇస్తున్న నోట్ బుక్కులను తప్పుడు లెక్కలను రాసి, తప్పుడు రసీదులను చూపిస్తూ బిల్లులను తన సొంత అవసరాల కోసం వాడుకోవడం, అటెండర్ చౌహన్.మనోహర్ కు ప్రతి నెల ఎనిమిది వేల రూపాయలు కాగా ప్రభుత్వం నుండి ఎటువంటి డబ్బులు రావడం లేదని మాయమాటలు చెప్పి తనకు ఎంతో కొంత చేతికి ఇచ్చి మిగతా డబ్బును తనే వాడుకున్నాడు అని మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాఠశాలకు సంబంధించినటువంటి అన్ని రికార్డులను తీసుకుని రమ్మనగా తీసుకురాకుండా తప్పుడు లెక్కలు చెప్పడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తప్పు చేశానని ప్రధానోపాధ్యాయుడు ఒప్పుకొని 63 వేల చెక్కును మనోహర్ కు ఇవ్వడం జరిగినదని గ్రామస్తులు తెలపడం జరిగినది. ఈ పాఠశాల నుండి ఈ ప్రధానోపాధ్యాయుని తొలగించి వేరే వారిని ఇక్కడికి రప్పించాలని, అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా నాణ్యమైన విద్యను అందించే విధంగా ఉండే వారిని మాకు పంపగలరని ఎంఈఓ ని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గ్రామస్తులు కోరడం జరిగినది.

# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.దీపావళి పండుగ ఉత్సాహంలో ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.దీపావళి సామాగ్రి అమ్మే షాప్ యజమానులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకొని, కస్టమర్లకు సరసమైన ధరలకే అమ్మాలన్నారు. పటాకులు




కాల్చేటప్పుడు పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పాల్గొనాలన్నారు.ఎర్రబట్టలు , సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, పత్తి దుస్తులు ధరించడం మంచిదన్నారు.పటాకులు కాల్చే ప్రదేశం సమీపంలో నీరు, ఇసుక, బకెట్ లేదా తడి గుడ్డ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలనీ సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన పటాకులనే వినియోగించాలనీ తెలిపారు.పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గర వెళ్లకూడదనీ, పర్యావరణహిత పటాకులను ఉపయోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అగ్ని ప్రమాదాలు, గాయాలు సంభవించినపుడు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలనీ సూచించారు. ఏదన్నా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101లేదా 8712699263 కు తెలియజేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆందోల్ ప్రతినిధి అక్టోబర్ 18 రిపబ్లిక్ న్యూస్**
ప్రజాసేవ ధ్యేయంగా ప్రజామనిషిగా ప్రజ్యోద్ధరణకు నడుం బిగించి నడక సాగించిన నవ యువకుడు మా సూర్యుడు.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అడుగులు వేస్తూ ప్రజాక్షేత్రంలో పరుగు పందెంలో చిరుత పులిలా దూసుకు వస్తున్న నవ నాగరికుడు....బ్రష్టు పట్టిన రాజకీయాలకు చరమగీతం పాడేందుకు సమర శంఖం పూరించి సంగ్రమానికి సిద్ధమైన కిరణుడు...నేటితరం నాయకులకు సూర్యకిరణం ఆదర్శప్రాయం పిట్ట కొంచెం కూత ఘనం అన్న నానుడిని తిరగరాసేందుకు వస్తున్నా సూర్యకిరణుడు... రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీకి సై అంటున్న సూర్య

